ప్రజాశక్తి

శుక్రవారం 17 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

రౌండ్‌టేబుల్‌లో మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ఎస్‌ఐ, కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలి

పవన్‌పై దాడి ఘటనపై అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతల డిమాండ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : వర్సిటీ విద్యార్థుల సమస్యలపై వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.పవన్‌కుమార్‌పై అమానుషంగా దాడి చేసిన ఎస్‌ఐ, కానిస్టేబుళ్లను వెంటనే సస్పెండ్ చేయాలని అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ షాక్ గురైన కృష్ణా యూనివర్సిటీ విద్యార్థినులకు న్యాయం చేయాలని, వారికి మెరుగైన వైద్యం అందించాలని, వర్సిటీలో నెలకొన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సామరస్యంగా వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన వారిపై పోలీసులు దాడి చేసిన ఘటనపై గురువారం ఎస్‌ఎఫ్‌ఐ కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని యుటిఎఫ్ కార్యాలయం హాలులో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ పోలీసులు కక్షగట్టి పవన్‌పై అమానుషంగా దాడి చేశారన్నారు. ఇటువంటి ఘటనలను ప్రజాతంత్ర వాదులంతా ఖండించాలని కోరారు. ఈ ఘటనకు కారణమైన ఎస్‌ఐ, కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర హోం మంత్రిని, డిజిపిని కలిసి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వేము కోటేశ్వరరావు మాట్లాడుతూ ఫిర్యాదు లేకపోయినా పోలీసులు వర్సిటీలోకి ప్రవేశించి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ ఉన్నతాధికారులు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ పవన్‌కు న్యాయం జరిగే వరకు జరిగే పోరాటానికి తమ మద్దతు ఉంటుందన్నారు. సిపిఐ ఏరియా కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ వర్సిటీ ఏర్పాటు చేసి 15 ఏళ్లవుతున్నా నేటికీ కనీస సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు. సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు వీరబాబు మాట్లాడుతూ ఈ రకమైన ఘటనలను ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.ఎ.ఉమా మహేశ్వర రావు (మిగతా 6లో)

ధాన్యం రైతుల కష్టాలు !

నిలిచిన కొనుగోళ్లు 5 లక్షల టన్నుల సేకరణ పేరుకుపోయిన బకాయిలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కృష్ణాజిల్లాకు ఇచ్చిన ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తయింది. దీంతో ధాన్యం సేకరణ కేంద్రాల (పాడి ప్రొక్యూర్‌మెంట్ సెంటర్లు - పిపిసి)లో రెండు రోజులుగా ఆన్‌లైన్ సేకరణ ప్రక్రియను నిలిపివేశారు. ఈ నేపథ్యంలో కుప్పనూర్పిళ్లు పూర్తి చేసిన రైతులు ధాన్యం అమ్ముకోవడానికి అష్టకష్టాలూ పడుతున్నారు. ప్రభుత్వం మరో 2 లక్షల టన్నుల మేర కొనుగోళ్ల లక్ష్యాన్ని పెంచితేనే రైతుల నుంచి పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ సాధ్యపడుతుంది.

ఖరీఫ్ సీజన్లో కృష్ణాజిల్లాలో 3,97,347 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ఈ మొత్తం విస్తీర్ణానికి సంబంధించి 10 లక్షల టన్నులకుపైగా ధాన్యం దిగుబడులు వస్తాయని జిల్లా యంత్రాంగం అంచనా చేసింది. అయితే 5 లక్షల టన్నుల ధాన్యం సేకరించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం లక్ష్యాన్ని నిరేశించింది. మిగిలిన ధాన్యం స్థానిక మార్కెట్లలో వినియోగానికి సరిపోతుందని అధికార యంత్రాంగం అంచనా వేసింది. ఈనెల 15వ తేదీ నాటికే ఆయా కేంద్రాలకు నిర్దేశించిన లక్ష్యం పూర్తయింది. ఇప్పటి వరకు 5.03 లక్షల టన్నుల ధాన్యం సేకరించారు. మరోవైపు మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి తదితర మండలాల్లో కుప్ప నూర్పిళు ళ వేగవంతమయ్యాయి. నూర్పిడి పూర్తయిన వెంటనే ధాన్యం అమ్మకాలకు రైతులు ఆర్‌బికెల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దకు వెళుతున్నారు. కానీ సేకరించిన ధాన్యాన్ని ఆన్‌లైన్ చేసే అవకాశం లేకుండా పోయింది. ఆన్‌లైన్ అయిన తర్వాత 21 రోజులకు ధన్యానికి సంబంధించిన నగదు జమ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఆన్‌లైన్‌కే అవకాశం లేకపోవడంతో ఇక ఆఫ్‌లైన్‌లో ధాన్యం విక్రయించిన రైతుల బిల్లులు ఎప్పటికి ఆన్‌లైన్ అవుతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో లక్ష్యాన్ని 2 లక్షల టన్నుల మేర పెంచాలని జిల్లా అధికార యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

దాళ్వా ధాన్యం కొనేదెవరు ?

ప్రభుత్వం రెండో పంటగా దాళ్వాకు నీరివ్వలేమని ప్రకటించింది. ఈక్రమంలో దాళ్వా విస్తీర్ణం తగ్గిపోయింది. ప్రత్యామ్నాయ పంటలకు అవకాశంలేని రైతులు బోర్లు, పంపు సెట్ల కింద దాళ్వా

సాగుచేశారు. జిల్లాలో 20 వేల ఎకరాలకుపైగా దాళ్వా వరి సాగైందని అంచనా. ఖరీఫ్ ధాన్యం సేకరణలోకే అరకొర లక్ష్యాన్ని ఇచ్చిన ప్రభుత్వం దాళ్వా ధాన్యం సేకరణ చేపడుతుందా అనేది సందేహంగా మారింది. ప్రభుత్వం ధాన్యం సేకరణ లక్ష్యాన్ని పెంచకపోతే రైతులకు మద్దతు ధర లభించే పరిస్థితి లేదు.

పెండింగ్‌లో రూ. 450 కోట్లు బకాయిలు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి 21 రోజుల్లో నగదును సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు... ఆచరణలో అమలు కావడంలేదు. ఈఏడాది జనవరి 9వ తేదీ వరకు ఆన్‌లైన్ అయిన ధాన్యానికి సంబంధించి రైతుల ఖాతాల్లో నగదు జమైంది. ఆ తర్వాత 40 రోజులుగా రైతుల ఖాతాల్లో నగదు జమకావడంలేదు. కొనుగోలు కేంద్రాల్లో ఆన్‌లైన్ అయిన ధాన్యానికి సంబంధించి రూ. 450 కోట్లకుపైగా నగదును ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి మొదటి పంట నగదు జమకాకపోవడంతో రెండో పంట రబీసాగు అధిక వడ్డీలకు ప్రైవేటు వ్యాపారుల నుంచి పెట్టుబడిని రైతులు సమకూర్చుకోవాల్సి వస్తోంది.

పోలీసులు, పెత్తందారు వేధింపులు తాళలేక

దళిత యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - గుడివాడ : పోలీసుల వేధింపులు తాళలేక కృష్ణాజిల్లా నందివాడ మండలం పోలుకొండ గ్రామానికి చెందిన దోమతోటి ఏసుబాబు (19) గురువారం తెల్లవారుజామున ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మరణించిన ఏసుబాటు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం....పోలుకొండ గ్రామానికి చెందిన కో ఆపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షుడు చేబోయిన ఎలీషారావు గ్రామంలో ఉన్న ఒక యువకుడితో కలిసి దోమతోటి సత్యానందం కుమారుడు ఏసుబాబు గతేడాది డిసెంబర్ 31న టాటా ఏస్ వాహన అద్దాలు (మిగతా 6లో)

ఆందోళన నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు, అంతర్‌చిత్రంలో ఏసుబాబు పాత చిత్రం

పాఠశాలను సందర్శించిన నైజీరియావాసులు

ప్రజాశక్తి-విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలంలోని మంగళాపురం (వెంకటాపురం)ప్రాథమిక పాఠశాలను గురువారం నైజీరియా దేశ బందం ప్రథమ్ సంస్థతో కలిసి సందర్శించింది. బోధనా విధానం, పిల్లల్లో అభ్యసన సామ ర్థ్యంతో పాటు వసతులు పరిశీలించింది. ఈ సందర్భంగా బందం సభ్యులు విద్యార్థులతో ముచ్చటించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల్లో అమలు చేస్తున్న పథకాల గురించి ఎస్ఎస్ఏ సహాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మహేశ్వరరావు వారికి వివరించారు. సరైన విధానంలో బోధన అమలును పరిశీలించింది. విద్యా ర్థుల సామర్థ్యానికి తగినట్లు బోధన జరు గుతుందో లేదో గమనించి సంతప్తి వ్యక్తం చేసింది. నైజీరియా దేశం నుండి ఎనిమిది మంది, ఢిల్లీ నుంచి ముగ్గురు సభ్యులు విద్యార్థులు తమ కిచెన్ గార్డెన్ నుండి కోసిన వంకాయలు, బెండకాయలు, ములగ, పువ్వుల వంటి వస్తువులతో నిర్వహించిన సంత నిర్వహణ, అమ్మడం, కొనడం వంటి కత్యాలలో విద్యార్థులతో కలిసి అధికారులు,విదేశీయులు 'సంత' లో పంచుకోవడం విశేషం. విద్యార్థులు చేతుల్లో తయారైన పేపర్ క్రాఫ్ట్‌ను వారంతా అభినందించారు. బందం కు పాఠశాల ఉపాధ్యాయులు పి. మనోజా, అరుణ

కుమారి, ఎంఇఓ ఎ. వెంకరత్నం లు పాఠశాల లో జరిగే తీరు ను వివరించారు.

ఎంపిని కలిసిన రూరల్ రైతులు

ప్రజాశక్తి-విజయవాడరూరల్: చినఅవుటుపల్లి - గొల్లపూడి నేషనల్ హైవేకి సరిహద్దు గోడలు నిర్మించవద్దని విజయవాడ

రూరల్ మండలానికి చెందిన రైతులు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ని గురువారం విజయవాడ లో కలిశారు. నేషనల్ హైవే కాంట్రాక్ట్ సంస్థ గ్రామాల వద్ద రోడ్డుకు 30 అడుగులు వదిలి సరిహద్దు గోడల నిర్మాణానికి గడ్డర్లు పాతుతుండగా సమీప గ్రామాల రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రైతులు పండించిన వ్యవసాయోత్పత్తులు తీసుకెళ్లేందుకు రహదారి లేకుండా మూసివేస్తున్నారని వారు వివరించారు. జాతీయ రహదారికి సర్వీసు రోడ్డు ఉంటుందని చెబితే భూములు ఇచ్చామన్నారు. రైతులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎంపీ ని కలిసిన వారిలో నున్న గ్రామ ఉప సర్పంచ్ కలకోటి బ్రహ్మానందరెడ్డి, నున్న, కండ్రిక సొసైటీల చైర్మన్ లు పొలారెడ్డి చంద్రారెడ్డి, రవీంద్రారెడ్డి, మాజీ వైస్ ఎం పి పి జీతం శ్రీనివాసరావు,నున్న, పాతపాడు, కండ్రిక, నైనవరం, అంబాపురం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఫీజులు కట్టాలని విద్యార్థులపై ఒత్తిడి తీసుకువస్తున్న చైతన్య, నారాయణ కార్పొరేట్ విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా ఆధ్వర్యంలో విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణకు వినతిపత్రం అందచేశారు. నగరంలోని విద్యాశాఖా మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు కె.ప్రసన్నకుమార్, ఏ.అశోక్‌లకు వినతిపత్రం అందచేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ ప్రాక్టికల్, పబ్లిక్ పరీక్షలు దగ్గరకు వస్తున్న తరుణంలో కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యార్థులపై ఫీజుల కట్టాలని వత్తిడి తీసుకువస్తున్నారన్నారు. ఫీజులు కట్టని విద్యార్థులను బయటకు పంపించడం, తరగతి గదిలో గంటలు తరబడి నిలపెట్టడం లాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి సి.హెచ్. వెంకటేశ్వరరావు నగర నాయకులు కుమార స్వామి, జహీదా, పాల్గొన్నారు.

శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-మైలవరం : ఈనెల 18వ తేదీన మహాశివరాత్రి పుర స్కరించుకొని మండ లంలోని వెల్వడం గ్రామంలో మూడు రోజులపాటు జరిగే తిరునాళ్లకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. కోటప్పకొండ తిరునాళ్లకు ఎంత ప్రసిద్ధి కలదో వెల్వడంలో జరిగే తిరనాళ్లకు కూడా అంత పేరు ఉంది. ఈతిరునాళ్లకు తెలంగాణ, అమెరికా, న్యూజిలాండ్, ఏపీలోని పలు జిల్లాల నుండి లక్షలాది భక్తులు వస్తుంటారు. ప్రతి సంవత్సరం శివరాత్రికి మూడు రోజులు ఉత్సవాలు,సాంస్కృతి, కార్యక్రమాలు, భక్తులకు సౌకర్యాలు, అన్నదానం, ఏర్పాటు చేస్తుంటారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలక్కుండా ఏర్పాట్లు పూర్తి చేశారు. మైలవరం ఎసిపి. ఎం. రమేష్, సిఐ. ఎల్. రమేష్, ఎస్ఐ. రాంబాబులు ముందస్తుగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-కంచికచర్ల : స్థానిక చెవిటికల్లు సెంటర్‌లో బైక్ ను లారీ ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి. అంబేద్కర్ కాలనీకి చెందిన బత్తుల జయరాజు గురువారం మధ్యాహ్నం కంచికచర్ల లో కూరగాయల మార్కెట్ వద్ద నుండి అంబేద్కర్ కాలనీకి బైకుపై వెళుతుండగా స్థానిక లైబ్రరీ ఎదురుగా వస్తున్న ఇసుక లారీ ఢీకొనడంతో బైక్ రోడ్డుపై పడి తీవ్ర గాయాల య్యాయి. బాధితుడిని చికిత్స నిమిత్తం 108 లో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

నందిగామలో...

ఇబ్రహీంపట్నంలో..

ప్రజాశక్తి-నందిగామ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని నందిగామ మున్సిపల్ వర్కర్ యూనియన్ సిఐటియు నందిగామ కమిటీ ఆధ్వర్యంలో నందిగామ నగర పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగుల కార్మికుల ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ విధానం ద్వారా జీతాలకు ఉద్యోగులకు రాబోతున్న ప్రమాదాన్ని తిప్పి కొట్టాలన్నారు. అలాగే 2022 జులై సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలుపట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఎండగట్టి హామీలు అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి పోరాటానికి సంసిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నరేష్ ,కార్యదర్శి దాసవరపు సైదా ,పుట్ట మాణిక్యం ,నాగరాజు ,గరిపాటి ప్రసాద్, బేబీ ,రుతుమ ,పిచ్చియ్య. కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : మున్సిపల్ పర్మినెంట్ సిబ్బందితోపాటు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులకు ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం వెంటనే ఉపసంహరించాలని ఇబ్రహీంపట్నం సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘాలతో వెంటనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి మున్సిపల్ ఉద్యోగులు కార్మికులకు పని భద్రత కల్పించాలని, అదేవిధంగా 2022 జూలై 11 నుండి 15వ తేదీ వరకు జరిగిన సమ్మె సందర్భంగా ప్రభుత్వ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా ప్రవేశపెట్టిన పేస్ యాప్ మున్సిపల్ సిబ్బంది ఒప్పంద కార్మికులందరికీ ఉరితాడు లాంటిదని, ఈ విధానాన్ని తక్షణమే రద్దుచేయాలన్నారు. కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ (సిఐటియు) యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు సురేష్ ,శ్రీను, సాయి, కొండ, రజిని రాణి, శివమ, మేస్త్రి వాసు పాల్గొన్నారు

ప్రతి హామీనీ నెరవేరుస్తున్నాం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలంలోని పరిటాల గ్రామంలో గురువారం నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను -పనితీరును వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఇచ్చిన వాగ్దానాలు విస్మరించి మోసం చేస్తే . ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని .. ఆ వివరాలతో ప్రజల ముందుకు సగర్వంగా వస్తున్నామన్నారు. గతంలో ఏ పాలకులు మీ కుటుంబానికి తాము చేసిన సాయం ఇది అని కరపత్రాలు ముద్రించి ఇచ్చిన దాఖలాలు లేవని -ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం మేము చేస్తున్న మంచిని -అందిస్తున్న పాలనను తెలిసేలా ప్రతి ఏటా కరపత్రాలు ముద్రించి మరీ ప్రజల ముందుకు పంపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి జోష్ణ, జెడ్పిటిసి వేల్పుల ప్రశాంతి , మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మార్త రజిని శ్రీనివాస్, నాయకులు చింతా రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

దాములూరులో పరిసరాల పరిశుభ్రత

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-నందిగామ : మహాశివ మహాశివరాత్రి, కూడెల్లి తిరునాళ్ళ సందర్భంగా నందిగామ మండలం దాములూరు గ్రామంలోని పరిసరాలను అధికారులు దగ్గరుండి క్లిన్ చేయించారు. ప్రజాశక్తి జిల్లా టాబ్లాయిడ్ లో "దాములూరులో పారిశుధ్యం అధ్వానం" అనే కథనంకు గురువారం అధికారులు స్పందించారు. రహదారుల పక్క చెత్త చెదారం, పెంట కుప్పలు, ముళ్ళ కంప, పాడైన రహదారులపై మట్టి తొలించారు. పంచాయతీ కార్యదర్శి జీవన జ్యోతి దగ్గర ఉండి పారిశుధ్య కార్మికులతో పనులు చేయించారు. డ్రైయినేజిలు పూడికలు తీయించారు.

మత్తుపదార్థాలతో జీవితం నాశనం

ప్రజాశక్తి-విజయవాడ : నవజీవన్ బాల భవన్ వారి ఆధ్వర్యంలో విజయవాడ కష్ణలంక లోని శ్రీ పొట్టిశ్రీ రాములు నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ జె. ఆంజనేయులు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాల వలన గుండెపోటు, ఊపిరితిత్తులపై ప్రభావం, శ్వాస కోశ సంభందించిన సమస్యలు ఏర్పడతాయన్నారు. విద్యార్థులు విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ మత్తు పదార్థాల వ్యసనం నుండి బైటకు తీసుకురావడానికి డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణస్థితికి తీసుకురావచ్చన్నారు. మరిన్ని వివరాలకు

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఫోన్ నంబర్ 9490492020ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్ జె వాణి, పాఠశాల ఇంచార్జి ప్రధానోపా ధ్యాయులు డి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు కె వినోద్, కె పద్మజ, సచివాలయ మహిళా సంరక్షణ కార్యదర్శులు ఎస్ అపర్ణ, శ్రీ దివ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలపై వాడీవేడీ చర్చ

ప్రజాశక్తి-కంచికచర్ల : ప్రతిపక్ష సభ్యులు ప్రాతినిధ్యం వహించే ప్రాంతాల్లో అభివద్ధి పనులు చేపట్టడానికి అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇవ్వకుండా పాలకులు అధికారులపై ఒత్తిడి తెస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని బిఎస్పీ ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ ఆరోపించారు. కంచికచర్ల మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపిపి షేక్ బషీర్ అధ్యక్షతన గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా అభివద్ధి పనులు జరిగిన తీరు ఎజెండాపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కంచికచర్ల 6 వ సెగ్మెంట్ సభ్యులు బర్రె ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ తాను ప్రాతినిధ్యం వహించే సెగ్మెంట్ లో అభివద్ధి పనులు చేపట్టడానికి గాను 12 లక్షల రూపాయలు మంజూరు చేశారని, తీరా ఆ నిధులతో పనులు చేపట్టడానికి ముందుకు వస్తే ఏడీయం శాంక్షన్ ఇవ్వటం లేదన్నారు. ఇప్పటికైనా ఏడియం శాంక్షన్ ఇవ్వాలని లేని పక్షంలో కోర్టును ఆశ్రయిస్తానని ధ్వజమెత్తారు. కంచికచర్ల మండలం లో పూర్తి చేసిన అభివద్ధి పనులకు బిల్లులు రావటం లేదని ఎంపిటిసి వేమా రోజా రమణి అన్నారు. ఎంపీడీవో కె బాల శంకరరావు మాట్లాడుతూ బిల్లులు రెండు మూడు రోజుల్లో ఖాతాల్లోకి జమ అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, వైస్ ఎంపిపి వెలగలేటి మాధవి, హౌసింగ్ ఏఈ ఆకుల నరసింహారావు, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ సాయి శ్రీజ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీఓ లక్ష్మీ భార్గవి, ఎంఈఓ యల్ చిట్టిబాబు, ఆర్ఐ శిరీష, ఎంపిపి షేక్ బషీర్, పిఆర్ ఏఈ రవి కుమార్, సర్పంచ్ వేల్పుల సునీత, బుడ్డి విజయలక్ష్మి, బొక్కా రవి కుమార్, షేక్ ఇబ్రహీం పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై చర్చ ఏదీ?

- ఆర్థిక అంశాల ఆమోదానికే పరిమితం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ప్రజాసమస్యలపై చర్చ లేకుండానే పలు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన అంశాలు ఆమోదంతో కౌన్సిల్ సమావేశం ముగిసింది. నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ అధ్యక్షత గురువారం మచిలీపట్నం నగర పాలక సంస్థ అత్యవసర సమావేశం కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ షాహెదా బేగం అకాల మరణానికి సంతాపం ప్రకటిస్తూ బుధవారం జరగవలసిన కౌన్సిల్ సమావేశం వాయిదా పడిన విషయం విధితమే. ప్రజాసమస్యలపై చర్చ లేకుండానే 13 ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన అంశాలు కౌన్సిల్ ఆమోదం పొందాయి. కౌన్సిల్ సమావేశంలో నగర పాలక సంస్థకు సంబంధించిన ఆర్థిక అంశాల, టేబుల్ అజెండాలో భాగంగా ప్రవేశ పెట్టిన విద్యుత్ సి సి ఛార్జీలు చెల్లింపు బిల్లు కౌన్సిల్ ఆమోదించింది. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కార్పరేటర్లు, కొఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపి నిరసన: అత్యవసర సమావేశం అనంతరం కౌన్సిల్ హాలులో టిడిపి కార్పొరేటర్లు ప్లే కార్డులు ప్రదర్శించారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం అజెండాలో చేర్చాలని నిరసన తెలిపారు. భవనం నిర్మాణ అనుమతులకు అడ్డుపడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.

నిరసన తెలియజేస్తున్న టిడిపి కార్పొరేటర్లు

కాలయాపన

- పట్టాభి స్మారక భవనానికి మొండి చేయి
- ఆమోదం కోసం అజెండాలో చేర్చకుండా

కాలయాపన

నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ అధ్యక్షత మచిలీపట్నం నగర పాలక సంస్థ అత్యవసర సమావేశం గురువారం నిర్వహించారు. పట్టాభి స్మారక భవనం నిర్మాణం అనుమతులు, కౌన్సిల్ ఆమోదం కొరకు అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు ముందు నుంచి చెప్పుకొచ్చారు. అయితే కౌన్సిల్ ఆమోదం కొరకు అజెండాలో చేర్చక పోగా టేబుల్ ఎజెండాలో చేర్చుతారని ప్రచారం చేసి చివరకు నగరపాలక సంస్థ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పలు అంశాల ఆమోదించి అత్యవసర సమావేశం ముగిస్తూ స్మారక భవనంకు మొండిచేయి చూపించారు. స్వాతంత్ర సమర యోధులు, ఆంధ్రబ్యాంకు వ్యవస్థాపకులు మహానుభావులు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణానికి అడ్డుతగులుతూ నాయకులు, అధికారులు మొండివైఖరి అవలభించటం పట్లు నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎంపి మాట బేఖాతరు : గతంలో మచిలీపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య పనితీరుపై బందరు ఎంపి బాలశౌరి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషనులో జరుగుతున్న అభివద్ధి పనులపై జనవరి 27 వ తేది సమీక్షలో భాగంగా భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణానికి యూనియన్ బ్యాంక్ ముందుకి వచ్చినప్పటికీ కార్పొరేషన్ అనుమతులు ఇవ్వకపోవడంపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రెండు ఎకరాలు స్థలం, యూనియన్ బ్యాంకు నిధులు ఏర్పాటుకు ముందుకోస్తే ఆరు నెలలుగా ఫైల్ దగ్గర పెట్టుకుని ఏం చేస్తున్నారంటూ కమిషనరుని ఎంపి నిలదీశారు విషయం విధితమే. కౌన్సిల్ లో ఆమోదం పొందాల్సి ఉందని ఫిబ్రవరి నెలాఖరులో జరిగే కౌన్సిల్ సమావేశంలో పెడతామని వివరణ కమిషనర్ వివరణ ఇచ్చారు. లేదంటే బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న కమిషనరుపై చర్యలు తీసుకోవాలని ఎంపి కలెక్టరును బాలశౌరి ఆదేశించారు. అయినా ఈ క్రమంలో ఎంపి మాట బేఖాతరు చేస్తూ కమిషనర్ చంద్రయ్య అత్యవసర సమావేశంలో పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం కొరతకు అజెండాలో చేర్చక పోవటం పలు అనుమానాలకు తావిస్తుంది. అయితే స్మారక భవనం నిర్మాణానికి కేటాయించిన స్థలం విషయంలో రాజకీయ వివాదాలు లేకపోలేదు. కాగా కౌన్సిల్ సమావేశంలో పెడతామని ఎంపి వివరణ ఇచ్చిన కనిషనరుపై చర్యలు తీసుకోవాలని ఎంపి బాలశౌరి కలెక్టర్ ను ఆదేశించినట్లు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సి ఉంది.

విజయానికి ఓటమే నాంది

ప్రజాశక్తి-నాగాయలంక : నాగాయలంకలో మండల విద్యా కుటుంబం ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా జరుగుతున్న 30వ వార్షిక మండల స్థాయి బాలబాలికలు, ఉపాధ్యాయుల క్రీడాపోటీలు గురువారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మండల విద్యాశాఖా ధికారి టీవీఎం రామదాసు అధ్యక్షతన ఈపోటీలను జడ్పిటిసి సభ్యుడు మోకా బుచ్చిబాబు, వక్కపట్లవారిపాలెం, నాగాయలంక సర్పంచులు అంబటి శ్యామ్ ప్రసాద్, కైతేపల్లి అంకాలు, పీఏసీఎస్ అధ్యక్షుడు ముమ్మారెడ్డి వెంకట సాంబశివరావు(చంటి), ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లేబాక నాగేశ్వరావు, సింహాద్రి కష్ణప్రసాద్ తదితరులు వివిధ క్రీడా కోర్టులను ప్రారంభించారు. తొలుత జాతీయ, క్రీడా పతాకాలను జడ్పిటిసి సభ్యుడు మోకా బుచ్చిబాబు, నాగాయలంక సర్పంచ్ కైతేపల్లి అంకాలు ఆవిష్కరించారు. క్రీడలలో ఓటమే విజయానికి నాంది అవుతుందని అలాగే జీవితంలో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని అతిథిలుగా హాజరైన ప్రజాప్రతినిధులు బాలలకు ఉద్బోధించారు. పీడీలు, పీఈటీలు, మండలంలోని సీఆర్పిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెల్లరాయి స్వాధీనం : ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం : నాలుగు లక్షల రూపాయలు విలువ చేసే తెల్లరాయిని స్వాధీనం చేసుకున్నట్లు హనుమాన్ జంక్షన్ ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను ఆయన తెలియజేస్తూ బొమ్ములూరు టోల్ ప్లాజా దగ్గర తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తుండగా స్కార్పియో కారులో అక్రమంగా దాచేపల్లి నుండి బుట్టాయి గూడెం తరలిస్తున్న సుమారు రు 4, లక్షల విలువ గల 500 కేజీల వైట్ క్వార్జ్ రాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటికి సంబంధించిన రశీదులు చూపకపోడంతో ముగ్గురు వ్యక్తులను దుపులోనికి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి : పెడన నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రూరల్ మండల పార్టీ ఆధ్యక్షులు సలపాటి వీర ప్రసాద్ సమావేశం గురువారం జరిగింది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నివర్గాలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇదేం ఖర్మ ప్రోగ్రామ్‌లో ప్రతి ఇంటికి వెళ్ళి వారి సమస్యలు తెలుసుకుని వారితో మాట్లాడి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీనీ అధి కారంలోకి తీసుకు రావాలన్నారు. అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ, పెడన నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్ సాదర బోయిన ఏడుకొండలు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్, పెడన జెడ్పీటీసీ వెంకట నగేష్, పార్లమెంట్ కార్య నిర్వహణ కార్యదర్శి రాములు తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ఉత్సవాలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం మర్లపాలెంలో స్వయం భూవు వెలిసిన శ్రీ గంగా పార్వతీ సమేత శివలింగేశ్వరస్వామి వారి దేవస్థానం నిర్మించి 25 ఏళ్లు పూర్తైన సందర్భంగా మహా కుంభకలాభిషేక సంకల్పం, జీర్ణోద్ధారణ అష్టబంధన మహాకుంభాబిషేకం కార్యక్రమాన్ని కనులపండుగా నిర్వహించారు. ఈ అలయాన్ని అప్పట్లో గ్రామ మహిళలంతా కలిసి నిధులు సేకరించి అలయాన్ని నిర్మాణం చేశారు. ప్రాణ ప్రతీష్ఠ చేయాలని వేద పండితులు సూచినల మేరకు ఈ నెల 13వ తేది నుంచి 19 వ వరకు విశేషమైన పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మర్లపాలెం, గన్నవరం పట్టణంతో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి తరలివచ్చిన అశేష భక్తజనం నడుమ వేద పండితులు వేద మంత్రోర్చనల స్వామి వార్ల కల్యాణం దేదిప్యమానం సాగింది. భక్తుల అందరికి అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మహాశివరాత్రి రోజున స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటి సభ్యులు కంభంపాటి ఉమాదేవి తెలిపారు.

మహిళలకు చీరల పంపిణీ

ప్రజాశక్తి-నాగాయలంక : రక్షణ సైన్యం (సాల్వేషన్ ఆర్మీ) నాగాయలంక డిఓ ఆధ్వర్యంలో రాజేశ్వరి కాలనీలోని సంస్థ చర్చిలో గురువారం గృహ సమితి ర్యాలీ - 2023 మహిళా సదస్సు జరిగింది. రాష్ట్ర స్త్రీల పరిచర్యలు అధినేత కల్నల్ సుమిత్ర మసి (టిపిడబ్ల్యూఎం) చెన్నై ముఖ్య అథితిగా హాజరయ్యారు. . ఆమె మాట్లాడుతూ స్త్రీల అభివద్ధి, స్వయం సహాయ గ్రూపులను గూర్చి అవగాహన కల్పించారు. స్త్రీలు అన్నిరంగాలలో అభివద్ధి చెందుతూ ప్రేమ సహవాసము కలిగి సమాజములో సహదయ గహిణిగా జీవించాలని తెలియచేసారు. ఈ సందర్భంగా 60మంది పేద వద్దులు, మహిళలకు చీరలు అందచేసారు. కల్నల్ సుశీల బడుగు, కెప్టెన్ అరుణ కుమారి, రక్షణ సైన్యము నాగాయలంక అధినేత మేజర్ విల్సన్ బొద్దుల , పద్మ విల్సన్ మేజర్ సునీల్ కుమారి, కెప్టెన్ ఝాన్సీరాణి ఇతర సభ్యులు పాల్గొన్నారు.

'క్షీరబంధు' చెక్కు అందజేత

ప్రజాశక్తి - మొవ్వ : ఇటీవల మతి చెందిన మహిళా పాల రైతు దేవినేని సామ్రాజ్యం కుటుంబానికి క్షీర బందు పథకం కింద యాభై వేల రూపాయల చెక్కును అందించారు. గురువారం పామర్రు పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ చిట్టూరి దామోదర కష్ణ గోపి నాథ్ పర్యవేక్షణలో మతురాలి భర్త దేవినేని శివనాగేశ్వరరావుకు అందజేశారు. కూచిపూడి ఎంపీసీఎస్. పాలకమండలి సభ్యురాలు, పాల రైతైన మతురాలు సామ్రాజ్యంకు కష్ణామిల్క్ యూనియన్ ద్వారా మంజూరైన మొత్తానికి చెక్కును కూచిపూడి ఎంపీసీఎస్ అధ్యక్షురాలు పైడిపాముల మనోహరం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ కైలా రమేష్, పాల రైతు పామర్తి సోమేశ్వరరావు, సొసైటీ వేతన కార్యదర్శి మహంకాళి సత్య శ్రీనివాస్, టెస్టర్ లంకపల్లి సుబ్రహ్మణ్యం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తొలుత ఆమె చిత్రపటానికి వారు నివాళులర్పించారు.

చెక్కు అందజేస్తున్న దృశ్యం

పేదల ఇళ్ల తొలగింపు అన్యాయం : సిపిఎం

నిరాశ్రయులతో మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

ప్రజాశక్తి-గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇళ్ళను కూల్చే ప్రభుత్వంగా చిరస్థాయిగా నిలిచిపోతుందని సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ సి పి రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ స్థానిక లింగవరం రోడ్ లోని ఇరిగేషన్ స్థలంలో గత పది ఏళ్లుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న పేదల ఇళ్ళను మున్సిపల్ అధికారులు తొలగించడం అన్యాయమన్నారు. ఇరిగేషన్ స్థలానికి ఆనుకుని ఒక వ్యక్తికి ప్రైవేట్ స్థలం ఉండడంతో ఆ వ్యక్తి కోర్టులో వేసినట్లు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు. కానీ తమకు ఎటువంటి స్థలాలు ఇవ్వలేదని బాధితులు వాపోతున్నారు. కనీసం నెల రోజులు సమయం ఇవ్వకుండా ఇళ్ళను కూల్చివేశారని ప్రజలు నిరాశ్రయులయ్యారన్నారు. గతంలో పాముల కాలనీలో పాఠశాల గోడ పేరుతో ఇళ్ళు కూల్చివేయడం జరిగిందన్నారు. అలాగే నలంద హై స్కూల్ దగ్గర మార్జిన్ ఉన్నా గాని సిమెంట్ రోడ్డు పేరుతో ఇళ్ళను కూల్చి వేసారన్నారు. ఇప్పుడు నాగవరప్పాడులో రియల్ ఎస్టేట్ కోసం 300మంది పోలీసు బలగాలతో 10 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న పది ఇళ్ళను మాత్రమే కూల్చివేశారని విమర్శించారు.

నూతన కస్టమర్ సర్వీస్ పాయింట్ ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న కస్టమర్ సర్వీస్ పాయింట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్.బీ.ఐ లక్ష్మీపురం బ్రాంచ్ మేనేజర్ కే.ఆనంద్ కుమార్ కోరారు. లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని సాలిపేటలో నూతన కస్టమర్ సర్వీస్ పాయింట్‌ను బ్రాంచ్ మేనేజర్ ముఖ్య అతిధిగా విచ్చేని గురువారం ప్రారంభించారు. ఈ కేంద్రంలో జన్ ధన్ ఖాతా ఓపినింగ్, ఆధార్ ద్వారా నగదు డిపాజిట్, విత్ డ్రా, ఫండ్ ట్రాన్స్ఫర్, బ్యాలెన్స్ పరిశీలన, నగదు బదిలీ, ఎ.టి.యమ్ కార్డు ఆధారిత లావాదేవిలు, ఆధార్ ఆధారిత చెల్లింపులు, లావాదేవిలు, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ఆధార్ సీడింగ్, లోన్ రీపేమెంట్, పాస్ బుక్ ప్రింటింగ్ సేవలు లభిస్తాయని తెలిపారు. పీఏసీఎస్ ఛైర్మన్, ఏఎంసీ డైరెక్టర్ శీరం వెంకట సత్యనారాయణ (నానీ), చల్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పేరం మధుసూదనరెడ్డి బ్రాంచ్ మేనేజరు ఆనంద్ కుమారును ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అబ్దుల్ అర్షద్, వైసీపీ మైనారిటీ నాయకులు అబ్దుల్ మజీద్, అబ్దుల్ కమాల్, సయ్యద్ రఫీ, వైసీపీ నాయకులు డొక్కు శ్రీనివాసరావు, డొక్కు దుర్గారావు, బోయిన పార్థసారధి, నిర్వాహకులు అబ్దుల్ నజీర్, మహమ్మద్ ఖమ్రుద్దీన్ పాల్గొన్నారు.

రిటైనింగ్ వాల్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు పోతురాజు గుడి వెనక రోడ్డు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.12 లక్షల వ్యయంతో మంజూరైన నిధులతో రిటైనింగ్ వాల్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. నగరంలో నిధుల కొరత వల్ల అభివద్ధి పనులు కుంటు పడుతున్నాయని తెలిపారు. కొండ ప్రాంతాల్లో ప్రమాదకరంగా ఉన్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు మధ్యలో ఆగిపోయి ఉన్నాయని వాటిని కూడా త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నగర అభివద్ధికి వినియోగించవలసిన రూ.500 కోట్ల నిధులు రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాలకు వాడుకొని నగర అభివద్ధికి ఆటంకం కల్పిస్తోందని మండిపడ్డారు. కేటీ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడక సాగుతుండడం వల్ల ప్రజలు అవస్థలకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు పి రాజు, యన్ సూర్యనారాయణ, ఎల్ శ్రీను, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-వన్‌టౌన్: మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఈ నెల 18, 19 తేదీలలో దుర్గగుడికి అధిక సంఖ్యలో వచ్చే యాత్రికులు రానున్న దృష్ట్యా శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయం వద్ద ఏర్పాట్లను ఆలయ ఇఒ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు గురువారం పరిశీలించారు. క్యూలైన్, లైటింగ్, శానిటేషన్ తదితర పనులను పరిశీలించారు. ఆలయ కార్యనిర్వాహక ఇంజినీరు కే.వి.ఎస్ కోటేశ్వరరావు ఏర్పాట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కట్టా సత్తయ్య, నంబూరి రవి, వైదిక కమిటీ సభ్యులు ఆర్.శ్రీనివాస శాస్త్రి, సహాయ కార్యనిర్వాహణాధికారి ఎన్.రమేష్, బి.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

తోపుడు బండ్లు అందజేత

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురీ లావణ్య జన్మదినం సందర్భంగా బుధవారం రాత్రి మూడు తోపుడు బండ్లు, ఒక మూడు చక్రాల బండి, 200 మందికి చీరలను వైసీపీ నాయకులు మైలవరపు కృష్ణ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి , దుర్గగుడి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి, మైలవరపు రత్నకుమారి, బాపతి కోటిరెడ్డి, పగిడపాటి చెతన్యరెడ్డి, ఎండి ఇర్ఫాన్, అత్తులూరి ఆదిలక్ష్మి, గుడివాడ నరేంద్ర, మరుపిళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండె వైద్యానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: చిట్టినగర్‌కు చెందిన గర్రే శివనాగేంద్రబాబు గుండెకు సంబంధించిన ఆపరేషన్ నిమిత్తం సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.6 లక్షల ఎల్‌ఓసి పత్రాన్ని గురువారం తన కార్యాలయంలో ఎమ్మెల్యే వెలంపల్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్, శ్రీశైలం దేవస్థానం పాలకమండలి సభ్యులు మహేష్, ఫణుకు ఫణి పాల్గొన్నారు.

పట్టుదలతో కృషి చేస్తే విజయం తథ్యం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రణాళిక బద్ధతతో కూడిన సంకల్పం, పట్టుదలతో కృషి చేస్తే విద్యార్థులు తప్పక విజయం సాధించవచ్చని కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల యువజన సర్వీసుల శాఖ అసిస్టెంట్ మేనేజర్ ఎన్.నాగేశ్వరరావు చెప్పారు. యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం, కేరీర్ గైడెన్స్ అనే అంశంపై కొత్తపేటలోని ఎస్‌కెపివి హిందూ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ నిశ్చయమైన మనస్సు, మంచి స్నేహితులు, మంచి ఆలోచనలు విద్యార్థులను విజయం వైపు నడిపిస్తాన్నారు. ఈ కార్యక్రమంలో మానసిక వికాస నిపుణులు ఎ.ఎం.జయరత్నం, శ్రీపతి జగదీష్, ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు జూపూడి ఆనందకుమార్, చిట్టా రాజశేఖర్, ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేయాల్సిందే

మున్సిపల్ కార్మికుల ధర్నాలో నేతలు

ప్రజాశక్తి-విజయవాడ: మున్సిపల్ కార్మికులకు గొడ్డలిపెట్టుగా తయారైన ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం (ఎఫ్‌ఆర్‌ఎస్) విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాస్ అన్నారు. ఎఫ్‌ఆర్‌ఎస్ విధానాన్ని ఉపసంహరించాలని కోరుతూ యూనియన్ అధ్వర్యంలో స్థానిక కృష్ణలంక సత్యం హోటల్ సెంటర్‌లో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాస్ మాట్లాడుతూ ఎఫ్‌ఆర్‌ఎస్ విధానం రద్దు అయ్యేంత వరకు మునిసిపల్ కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని, అందుకు తమ యూనియన్ అండగా నిలుస్తుందని అన్నారు. ఎఫ్‌ఆర్‌ఎస్ విధానం వల్ల ప్రతి ఉద్యోగి, ప్రతి కార్మికుడు తన ఫొటోను తానే తీసుకొని పంపించకపోతే హాజరుపడక కార్మికుడు రోజంతా పని చేసినా వృధా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

దీంతో వేతనం కూడా కట్ అవుతుందని అన్నారు. వరుసగా నాలుగైదు రోజులు హాజరుపడకపోతే ఉద్యోగం ఊడిపోయే ప్రమాదం లేకపోలేదని పేర్కొన్నారు. కార్మికులకు చదువు లేకపోవడం, స్మార్ట్‌ఫోన్ల మీద అనుభవం లేకపోవడం వంటి విషయాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ విధానం అమలైతే పండుగలు, ఇతర సెలవులు కూడా ఉండవన్నారు. చివరకు ప్రతి ఉద్యోగి, కార్మికుడు కట్టుబానిసగా పని చేయాల్సి వస్తోందని చెప్పారు. ఇటువంటి తీవ్రమైన ఇబ్బందులను తెచ్చిపెడుతున్న నూతన హాజరు విధానం తక్షణం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పు సిటీ అధ్యక్షులు బి.వి.రాజు, యూనియన్ నాయకులు జి.కష్ణవేణి, శీలం దాసు, ఒ.పద్మ, పి.గోపమ్మ, బి.శ్రీను, బి.ఝూన్సీరాణి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** ఎఫ్‌ఆర్‌ఎస్‌ను ఉపసంహరించుకోవాలని, పెండింగ్ లో ఉన్న మూడు నెలల హెల్త్ అలవెన్స్ త క్షణమే కార్మికులకు అందించాలని, పిఎఫ్, ఈఎస్‌ఐలో ఉన్న తప్పులను సరిచేయాలని తదితర డిమాండ్లతో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చాపలమడుగు నాగరాజు, సామ్రాజ్యం, రమణ, పుల్లారావు, శ్రీను, కొండ, వెంకటేశ్వరావు, గురవయ్య, మారిపోగు నాగరాజు, వెంకటకృష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మున్సిపల్ పారిశుధ్య కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు షేక్ గౌస్‌మియా, నాయకులు ఎస్ రామనాథం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పారా ఎలకమ్మ, చింతా కోటమ్మ, బి.బుజ్జి, బి.గుణ, కంది రంగమ్మ, కత్తుల మార్తమ్మ, యు.రమణ, ఎం.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో ధర్నా చేస్తున్న కార్మికులు

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో ప్రజారోగ్యం మెరుగు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: పేద ప్రజల్లో తమకు కూడా ఫ్యామిలీ డాక్టర్ ఉన్నారన్న భావన కల్పించి సంతప్తికరమైన ఆరోగ్య సేవలను అందించడం ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని విజయవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు వైద్య అధికారులకు సూచించారు. ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించేందుకు గురువారం వెలగలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని విజయవాడ రూరల్, నున్న గ్రామంలో గల హెల్త్ అండ్ వెల్నెస్ సెంటరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 257 వైఎస్సార్ హెల్త్ క్లినిక్ల ద్వారా ఇప్పటివరకు 61,944 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు వైద్యుల బందాన్ని ఏర్పాటు చేసి వారిలో ఒకరు ఆరోగ్యకేంద్రానికి వచ్చే రోగులకు వైద్యం అందిస్తూ మరొకరు గ్రామీణ స్థాయిలో పర్యటిస్తూ డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని 239 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఫ్యామిలీ ఫిజిషియన్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఫ్యామిలీ ఫిజిషియన్ ద్వారా 67 రకాల మందులు అందుబాటులో ఉంచారని, 14 రకాల

డయాగ్నస్టిక్ మెడికల్ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి మాధురి, రమ్య, రత్నం, నాగేశ్వరరావు, రజనీ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కరించాలని వినతి

నున్న గ్రామంలో భూ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి గుంటక చిన్నవెంకటరెడ్డి కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ గురువారం నున్న గ్రామానికి వచ్చిన సందర్భంగా సమస్యను వివరించారు. గ్రామంలో దాదాపు రూ.15 లక్షల విలువైన మోట బావి స్థలం అన్యాక్రాంతం అవుతోందని వివరించారు. పలు భూ సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని తక్షణమే పరిష్కరించాలని వైసీపీ నాయకులు యర్కారెడ్డి వెంకటరెడ్డి కోరారు.

రెడ్డిగూడెం ఎస్‌ఐపై ఫిర్యాదు

ప్రజాశక్తి-మైలవరం

రెడ్డిగూడెం ఎస్సై ఆనంద్‌కుమార్ అనుచితంగా ప్రవర్తించారని మైలవరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రైవేటు కంప్లైంట్ ఫైల్ చేసినట్టు బాధితుల తరపు న్యాయవాది ఓర్సు శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విచారణ చేపట్టి, రిపోర్టును సమర్పించాలని మైలవరం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మైలవరం సిఐని ఆదేశించినట్లు తెలిపారు. సీతారాంపురం గ్రామానికి చెందిన పృద్వీ అదే గ్రామానికి చెంఇన యువతని ప్రేమించాడు. యువవి ఇంట్లో ఇష్టం లేకపోవడంతో గత నెల 29న పెళ్లి చేసుకోవడానికి ఇంట్లో నుండి ఇద్దరు వెళ్లిపోయారు. దీంతో రెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్‌లో యువత తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ పృద్వీ తల్లిదండ్రులను పోలీస్‌స్టేషన్ పిలిపించి వారిపట్ల అనుచితంగా ప్రవర్తించి, అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా వారి పెద్ద కుమారుడిని కొట్టి అందరినీ అర్ధరాత్రి వరకు స్టేషన్‌లోనే ఉంచారన్నారు. ఈ నేపథ్యంలో మైలవరం కోర్టును బాధిత కుటుంబం ఆశ్రయించిందన్నారు.

క్లాప్ ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-విజయవాడ: క్లాప్ ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు, మునిసిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర అధ్యక్షులు ఎస్.జ్యోతిబాస్ హెచ్చరించారు. జిఒ నెంబర్ 7 ప్రకారం క్లాప్ ఆటో డ్రైవర్లకు నెలకు రూ.18,500 వేతనం ఇవ్వాలని, డ్రైవర్లపై మోపుతున్న భారాలను తొలగించాలని కోరుతూ క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికీ చెత్త సేకరణ చేసే వాహన డ్రైవర్లు నిత్యం అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీధుల్లో సేకరించే చెత్తను తరలించే క్రమంలో దుర్గంధపూరిత వాతావరణంలో నిత్యం పలు రకాల ఆనారోగ్యాలకు గురికావాల్సి వస్తోందన్నారు. పనికి తగిన వేతనం లేక, పెరిగిన ధరలతో కుటుంబాలు గడవక, క్లాప్ ఆటో డ్రైవర్లు అప్పులు చేసి కుటుంబాలను నడుపుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. నెలకు నాలుగు సెలవులు మంజూరు చేయాలని, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు అనుకోకుండా ఏదేని ఘటన జరిగి వాహనాలు దెబ్బతింటే ఆ నష్టాన్ని డ్రైవర్ల వేతనాల్లో నుంచి మినహాయించుకుంటూ సంబంధిత కాంట్రాక్టర్ భారీ మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నాడని, ఇటువంటి నష్టాలను యాజమాన్యమే భరించాలని కోరారు. ప్రమాద బీమా కింద రూ.20 లక్షలు ప్రీమియం విఎంసి చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రజారోగ్య విభాగం ముఖ్యఅధికారి డాక్టర్ పి.రత్నావళికి నాయకులు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆమె స్పందిస్తూ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైన మేరకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వేల్పూరి సాంబులు, కిరణ్, దనాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం ఏర్పాటు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం

మండల కేంద్రంలో సిపిఎం ఆఫీసు ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారడంపై బుధవారం ప్రజాశక్తిలో వచ్చిన కథనంపై విద్యుత్ అధికారులు స్పందించారు. గురువారం పాడైన స్తంభం స్థానంలో నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీంతో సమస్య పరిష్కారమైంది. విద్యుత్ శాఖ అధికారులకు స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

వికెఆర్ కళాశాలకు కూలర్ బహూకరణ

ప్రజాశక్తి-గన్నవరం

శ్రీరామ్ ఆటో మాల్ సంస్థ(కేసరపల్లి) ఆధ్వర్యంలో గన్నవరం వికెఆర్ కళాశాలకు గురువారం వాటర్ కూలర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ రాష్ట్ర బిజినెస్ హెడ్ వి.రాజేష్ మాట్లాడుతూ రానున్న వేసవిలో విద్యార్థులకు

కూలర్‌ను బహూకరిస్తున్న ప్రతినిధులు

కూలింగ్ వాటర్ అందించడం కోసం కూలర్‌ను అందించినట్లు తెలిపారు. ఆటో ఫైనాన్స్ వ్యాపార రంగంలో రాణించడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంలో తమ సంస్థ ఎప్పుడూ ముందుంటుందన్నారు. కళాశాలకు కూలర్ అందించిన శ్రీరామ్ ఆటో మాల్ సంస్థ యాజమాన్యానికి ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఆటో మాల్ మేనేజర్ పరసా వెంకట రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

'స్పందన'లో ఉచిత దంత శిబిరం

గన్నవరం : గన్నవరం మండలం చినవుటపల్లి డాక్టర్ సుధా నాగేశ్వరరావు సిద్దార్థ వైద్య కళాశాల ఆధ్వర్యంలో దావాజీగూడెం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రం లో గురువారం ఉచిత దంత శిబిరం జరిగింది. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామోజీరావు మాట్లాడుతూ స్పందన మానసిక వికాస కేంద్రంలో వికలాంగులకు అద్భుతమైన సేవలను అందిస్తున్నారన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ డాక్టర్ సుధా నాగేశ్వరరావు సిద్ధార్థ దంత కళాశాలలో ఆధ్వర్యంలో స్పందన బాలలకు దంత వైద్య సేవలు అందించామన్నారు. కళాశాల ఎఒ డాక్టర్ వై.మధుసూదనరావు, హెచ్ఒడి జివిఎం నాయుడు, పిఆర్ఒ నాగేశ్వరరావు డెంటల్ వైద్య కళాశాల హౌస్ సర్జన్స్, హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మట్టా మాణిక్యాలరావు మృతి

గుడివాడ : డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి మట్టా మాణిక్యాలరావు అనారోగ్యంతో రూరల్ మండలంలోని లింగవరంలోని ఆయన స్వగృహంలో గురువారం మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు శుక్రవారం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

దేవాలయంలో హుండీ ఏర్పాటు

మొవ్వ : సుప్రసిద్ధ నాట్య క్షేత్రమైన కూచిపూడి గ్రామంలోని నాట్యా చార్యుల ఇలవేల్పైన శ్రీ గంగా బాలా త్రిపుర సుందరీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో దేవాలయ పాలకమండలి ఆధ్వర్యంలో గురువారం తొలిసారిగా హుండీని ఏర్పాటుచేశారు. దేవాదాయ, ధర్మాదాయశాఖ అధికారుల ఆదేశానుసారం రెండున్నర శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన ఈ దేవాలయ అభివృద్ధికి' హుండీ ఏర్పాటు చేశామని, దేవాలయానికి వచ్చే భక్తులు అందరూ సహకరించి తోడ్పాటు అందించాలని దేవాలయ పాలకమండలి సభ్యులు కోరారు. ఏలేశ్వరపు రామలింగేశ్వర శర్మ, పార్వతమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు ఏలేశ్వరపు రామకృష్ణప్రసాద్, డాక్టర్ ఏలేశ్వరపు హనుమంతరావు హుండీని దేవాలయానికి సమర్పించారు. ప్రముఖ వేద పండితులు రాళ్లపల్లి ఆంజనేయశాస్త్రి (మచిలీపట్నం) బ్రహ్మత్వం వహించారు. ఈకార్యక్రమంలో దేవాలయ పాలకమండలి సభ్యులు, దాతలు, గ్రామస్తులు, అర్చకులు పాల్గొన్నారు.

విద్యా సామాగ్రి అందజేత

ఘంటసాల : ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం విద్యాసామాగ్రి కిట్లను దాతలు అందించారు. గ్రామ వాస్తవ్యులు లింగం చంద్రశేఖర్ - పూజిత దంపతులు తమ కుమార్తె ప్రణక్షిక అక్షరాభ్యాసం సందర్భంగా విద్యార్థులకు పెన్ను, పెన్సిల్, రబ్బర్, షార్ప్ నర్, స్నాక్స్ బాక్స్, జ్యామెంట్రీ బాక్సులు, నోటు పుస్తకాలు, వాటర్ బాటిల్, స్వీట్స్ తో కలిపినా కిట్లను బహుకరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ - పూజత దంపతులు విద్యార్థులు బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ

అధికారులు రాకుంటే సమస్యలు ఎవరికి చెప్పాలి?

అవనిగడ్డ మండల పరిషత్ సమావేశంలో ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-అవనిగడ్డ

మండల పరిషత్ సమావేశానికి కొందరు అధికారులు గైరాజరవుతున్నారనీ, తమ ప్రాంతంలోని సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థంకావటం లేదని మండల కోఆప్షన్ సభ్యులు

మాట్లాడుతున్న ఎంపిపి తుంగల సుమతీదేవి

షేక్ నజీర్ భాష హెచ్చరించారు. అవనిగడ్డ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ తుంగల సుమతి దేవి అధ్యక్షతన గురువారం జరిగింది. ప్రభుత్వ వైద్యశాల, పోలీస్ శాఖ, ఎస్ఇబి, ఫైర్ డిపార్ట్మెంట్‌లకు సంబంధించిన శాఖల నుండి అధికారులెవ్వరూ హాజరు కావడం లేదనీ, ఆయా శాఖల సమస్యలపై ఎవరిని అడగాలంటూ నిలదీశారు. పంచాయతీ పరిపాలన అస్తవ్యస్తంగా ఉందనీ, గ్రామంలో శానిటేషన్ పనులు సక్రమంగా జరగడం లేదనీ, వీధులో బ్లీచింగ్ కూడా చల్లడం లేదంటూ ఆరోపించారు. పంచాయతీ వారు మండల పరిషత్‌కు సహకరించుకుంటే మండల పరిషత్ వారు కూడా పంచాయతీ వారికి సహకరించరాదంటూ మండల అధికారులకు సూచించారు. వివిధ శాఖలకు సంబంధించి శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు రెండో వార్డులోని సుగాలి కాలనీలోని అంగన్వాడీ కేంద్రానికి భవనం ఏర్పాటు చేయాలని కోరడంతో పాటు లంకమ్మమాన్యం వేకనూరు అవనిగడ్డలోని ఐసిడిఎస్ కార్యాలయం లో మెరక పనులు నిర్వహించేందుకు మండల పరిషత్ ద్వారా రూ.5 లక్షల మంజూరు చేసినట్లు తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు పాలకవర్గ సభ్యులు సమన్వయంతో పనిచేయటం ద్వారా మండలాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతామని సూచించారు. అధికారులు ప్రజా ప్రతినిధులకు సహకరించాలన్నారు. వారి సూచనలు సలహాలు తీసుకొని సమన్వయంతో పని చేయాలని కోరారు. అవనిగడ్డ మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకునేందుకు పంచాయతీ సర్పంచులు కూడా సహకారం అందించాలని ఎంపీపీ కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు చింతలపూడి లక్ష్మీనారాయణ, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ పి.శైలజ కుమారి, తహశీల్దార్ ఎల్ వి ఎస్ రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, దిడ్ల కిరణ్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

వేటూరి, ఘంటసాల పేర్లతో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం : ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి-మోపిదేవి

వేటూరి సుందర రామమూర్తి పేరిట

మాట్లాడుతున్న బాలశౌరి

ఆయన స్వగ్రామం పెద్దకళ్లేపల్లిలో రూ.కోటితో కమ్యూనిటీ హాలు, అమర గాయకుడు ఘంటసాల పేరిట ఆయన స్వగ్రామం టేకుపల్లిలో మరో కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రకటించారు. ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మోపిదేవి మండలం కోసూరువారిపాలెంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్ ప్రారంభించారు. కేడీసీసీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరావుతో కలిసి పెద్దకళ్లేపల్లిలో రూ.62 లక్షలతో నిర్మించిన పీఏసీఎస్ నూతన గిడ్డంగి, కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ బందరు పోర్టు నిర్మాణ పనులు త్వరలో సీఎం జగన్ ప్రారంభిస్తారని తెలిపారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఫైనాన్స్ క్లోజర్, పర్యావరణ అనుమతులు వచ్చాయన్నారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ రైతులకు సరైన మద్దతు ధర చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రమ దళారుల పాలుకాకుండా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ల చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఆదరణ వృద్ధాశ్రమానికి విద్యార్థుల విరాళం

ప్రజాశక్తి-చల్లపల్లి

స్థానిక పార్వతమ్మ తోటలోని ఆదరణ వద్ధాశ్రమ పైకప్పు నిర్మాణానికి అవనిగడ్డ ప్రభుత్వ కళాశాల డిగ్రీ విద్యార్థులు రూ.13,330 నగదును వృద్ధాశ్రమ నిర్వాహకులు జంజనం రామ్మోహనరావుకు గురువారం అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు డి.ఉమారాణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శాంతి కుమారి మాట్లాడుతూ ఆశ్రమం శిథిలావస్థకు చేరిందనీ, ఆర్థిక సహాయం అందించాలని మేనేజర్ లంక అపర్ణ కోరడంతో అధ్యాపకుల బృందం విద్యార్థులు విద్యార్థినిలు విరాళాలు సేకరించినట్లు తెలిపారు

విరాళాన్ని అందజేస్తున్న విద్యార్థులు

సిపిఎం నాయకుడు రాఘవులు మృతి

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు ఆవుటపల్లి రాఘవులు (73) గురువారం ఆయన స్వగృహంలో తుదిశ్వాసవిడిచారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో ఉన్నారు. రాఘవులుకు భార్య, కుమార్తె ఉన్నారు. అల్లుడు వీరాంజనేయులు వారం రోజుల క్రితం గూడవల్లి వద్ద జరిగిన

రాఘవులు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న కళ్లం వెంకటేశ్వరరావు

రోడ్డు ప్రమాదంలో మరణించారు. రాఘవులను చూసి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. అల్లుడు చనిపోయాడనే మనోవేదనతో ఆయన మరింత కృంగిపోయి ప్రాణాలు విడిచారు. ఆయన జీవితం అంతా సిపిఎం పార్టీలోనే ఉన్నారు. గన్నవరం పశు దాణా కర్మాగారంలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. విజయ డెయిరీలో పనిచేస్తున్న సమయంలో కమ్యూనిస్టు పార్టీలో ఉంటున్నారనే అభియోగంతో అప్పటి కాంగ్రెస్ నేత కాకాని వెంకటరత్నం రెండుసార్లు ఆయనను విధుల నుంచి తొలగించారు. అయినా పట్టుదలతో ఎదిరించి తిరిగి విధులకు హాజరయ్యారు. ఆ తర్వాత గన్నవరం పశు దాణా కర్మాగారంలోకి వచ్చి కార్మికుల సమస్యలపై సుదీర్ఘకాలంపాటు పనిచేశారు. కమ్యూనిస్టు పార్టీ రాజకీయాల్లో ఉండటంతో రాజకీయ రాఘవులుగా అందరూ పిలిచేవారు. ప్రజా సమస్యలపై సుదీర్ఘకాలం పాటు పనిచేసి పార్టీలో గుర్తింపు పొందారు. సోషలిజం ద్వారానే సమసమాజం సిద్ధిస్తుందని ఆయన తుదిశ్వాస విడిచే వరకూ నమ్మారు. గన్నవరంలో అంతిమయాత్ర జరిగింది. శ్మశాన వాటికలో దహన కార్యక్రమాలు నిర్వహించారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, గన్నవరం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, గన్నవరానికి చెందిన పలువురు ప్రముఖులు, సిపిఎం నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

పొదుపుతో ఆర్థిక పరిపుష్టి సాధ్యం

ప్రజాశక్తి-ఘంటసాల

నగదును పొదుపుగా వాడుకుంటూ రేపటి భవిష్యతుకు భద్రపర్చుకోవటం ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధ్యమవుతుందని పలువురు వక్తలు విద్యార్థులకు సూచించారు. ఆర్థిక అక్షరాస్యతా

వారోత్సవాల సందర్భంగా భారతీయ రిజర్వు బ్యాంక్ ఆధ్వర్యంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ ఫర్మేషన్ వారు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను శ్రీకాకుళంలోని శ్రీ చైతన్య భారతి డిడియు - జికెవై ట్రైనింగ్ సెంటర్లో గురువారం నిర్వహించారు. ఈ వారోత్సవాలలో భాగంగా మంచి ఆర్థిక ప్రవర్తన - మీ రక్షకుడు కార్యక్రమంలో ఆర్థిక ప్రవర్తన, పొదుపు, బడ్జెట్, ఫైనాన్షియల్ సర్వీస్ గురించి ప్రతినిధులు విద్యార్థులకు వివరించారు. డిజిటల్ పేమెంట్స్, సైబర్ మోసాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్య భారతి మేనేజర్ ఆర్.సునీత, ఇన్చార్జ్ మేడల్ కె.శశి, ఎస్.ఎస్.టి కౌన్సిలర్స్ ఎం.సూర్యచంద్రరావు, పి.రాంబాబు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం చిక్కవరం గ్రామం గ్రామ సచివాలయం దగ్గరలోని బస్టాప్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు.

బిబిసిపై ఐటి దాడులను నిరసిస్తూ నేడు జర్నలిస్టుల ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : బిబిసిపై ఐటి దాడులకు నిరసనగా శుక్రవారం ఉదయం 10.30 గంటలకు విజయవాడ అలంకార్ సెంటరులోని ధర్నా చౌక్‌లో జర్నలిస్టులతో ధర్నా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) నగర అధ్యక్ష కార్యదర్శులు కె.సాంబశివరావు (కలిమిశ్రీ), ఎం.బి.నాథన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2002లో గుజరాత్ మత మారణహోమంపై బ్రిటీష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ (బిబిసి) డాక్యుమెంటరీని రూపొందించి ప్రసారం చేసినందుకుగాను కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పూనుకుందని, ఇప్పటికే బిబిసి డాక్యుమెంట్ లింకులను సామాజిక మాధ్యమాల్లో పెట్టడాన్ని నిషేధించిందని పేర్కొన్నారు. తాజాగా ఢిల్లీ, ముంబయిల్లోని బిబిసి కార్యాలయాల్లో ఆదాయ పన్ను అధికారులు సెర్చ్/సర్వే పేరుతో దాడులకు దిగడం ద్వారా పత్రికా స్వేచ్ఛపై ప్రత్యక్షంగానే దాడులకు దిగారని విమర్శించారు. ధర్నా అనంతరం రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. ఈకార్యక్రమాల్లో జర్నలిస్టులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజాతంత్రవాదులు, వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నేతలు కూడా ఈ ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలియజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

రీ సర్వే రాళ్లు వెంటనే పాతండి : కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : భూముల రీ సర్వేలో సరిహద్దు రాళ్ళ పాతే కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు అధికారులను ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షా పథకంలో భాగంగా చేపడుతున్న భూముల రీసర్వేలో సరిహద్దు రాళ్ళ పాతే ప్రక్రియపై గురువారం జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ ,రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దారులు సర్వేయర్లతో ఆయన గూగుల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 14 గ్రామాల్లో భూముల రీసర్వే ప్రక్రియను చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామంలో సరిహద్దురాలు పాతడం పూర్తయిందని, ఇంకా మిగిలిన 13 గ్రామాల్లో పాతెందుకు సిద్ధంగా ఉన్న 23వేల సరిహద్దు రాళ్లను ఆరు వారాల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

సచివాలయాలను పరిశీలించిన జెసి

ప్రజాశక్తి - విజయవాడ : వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అధికారులు ప్రజలకు చేరువుగా ఉండి సమస్యలను పరిష్కరించి సంక్షేమ పథకాలను చేరువ చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్ నూపూర్ అజయ్ అన్నారు. నగరంలోని అయ్యప్ప నగర్, అశోక నగర్, గురునానక్ నగర్ సచివాలయాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రతి రోజూ తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు.

IN THE COURT OF THE FIRST ADDITIONAL JUNIOR CIVIL JUDGE : AT VIJAYAWADA
O.S.No. 668/2019

Between:
State Bank of India, Gandhinagar Branch, Vijayawada, represented by Chief Manager
RACPC-II, Vijayawada. - Plaintiff
and
1. Malapaka Venkata Narayana, S/o. M.B.V.R. Sarma, Hindu, Residing at D.No. 76-8/5,15, Hanumaiah Street, Bhavanipuram, Vijayawada-12
2. Malapaka Bhaskara Venkata Rama Sarma, S/o. Venkata Narayana, Hindu, residing at D.No. 76-8/5,15, Hanumaiah Street, Bhavanipuram, Vijayawada-12.

పై నెంబరు దావాను బ్యాంకు వారు ప్రతివాదులపై లోను బాకి వసూలు నిమిత్తం దాఖలు చేసియున్నారు శ్రీకోర్టు వారు పై దావాలో ప్రతివాదులు హాజరు నిమిత్తం ది: 20-02-2023న తేది ఉదయం 10.30. ని॥లకు శ్రీకోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపు కొనగలరు లేని ఎడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.
వాయిదా: 20-02-2023

V.V.P. Dharma Rayudu,
Advocate
Lotus Land Mark,
Road No.6, House No.38, Ayodya Nagar, Vijayawada-3.
Cell: 9849964983

త్వరలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పూర్తి

విగ్రహ ప్రతిష్టాపన పనుల ప్రారంభోత్సవంలో మంత్రులు

ప్రజాశక్తి - విజయవాడ :

నగరంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. విజయవాడ స్వరాజ్య మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్మృతి వనం నిర్మాణ పనులను మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు బొత్స సత్యనారాయణ, కొట్టు సత్యనారాయణ, మేరుగ నాగార్జున గురువారం పరిశీలించారు. అనంతరం సర్వమత ప్రార్థనలతో విగ్రహ ప్రతిష్టాపన పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లతో నగర నడిబొడ్డున 125 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తోందన్నారు. దీంతోపాటు సుందరీకరణ పనులు, లైబ్రరరీ, కన్వెన్షన్ హాల్, స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ విగ్రహ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే రెండు పర్యాయాలు ఢిల్లీ వెళ్లి పరిశీలించివచ్చామన్నారు. రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ నగరం నడిబొడ్డున 19 ఎకరాల్లో ఏప్రిల్ 14 నాటికి విగ్రహం ఏర్పాటవుతుందన్నారు. 80 అడుగుల పేడస్టల్ పై 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నామని, దీనిద్వారా భూమి నుండి విగ్రహం ఎత్తు మొత్తం 205 అడుగులు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు ఆంధ్రుల అందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు హర్షవర్ధన్, ఎపిఐఐసి ఇంజినీర్ ఇన్ చీఫ్ సి.హెచ్.ఎస్.ఎస్.ప్రసాద్, సిజిఎం నరసింహారావు, డి.జి.ఎం.రహీం, కెపిసి డైరెక్టర్ వాసుదేవరావు, విగ్రహ శిల్పి నరేష్, సాంఘిక సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రఘురాం తదితరులు పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న మంత్రులు మేరుగ, బొత్స, కొట్టు తదితరులు

Public Notice
In The Court of the IIIrd Add/ Junior Civil Judge at VJA
O.S. 1152/2021

Between
Pamarthi: Rajani - Plaintiff
And
1. MuthiReddy Padmavathi
2. Muthireddy Prabhakar
3. Muthireddy Suguna - Defendants

పైనుదహారించిన సదరు దావానందు 1వ ప్రతివాదిగా పేర్కొన్న MuthiReddy Padmavathi చూపబడిన మారో సదరు దావా నందు మీరు హాజరు నిమిత్తం ది:01-03-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు వాయిదా వేసియూన్నారు పైన పేర్కోన తేదీన మీరు ప్రత్యక్షంగా కానీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరని, లేని ఎడల గైర్హాజరైనట్లుగా భావించి మీ పరోక్షమున తీర్మానించెదరు.
వాయిదా తేదీ:01-03-2023

By order of Court
M.Vasanta Kumar B.Sc. B.L.
J.V.N. Maneendra, K.Dilip
Advocate for Plaintiff

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 162 OF 2016

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,
……..**DISPUTANT**

VERSUS

Amarlapudi Raju & 4 Others
To
Opponent No.5. Batchu Srinivasa Rao, S/o. Guravaiah, Age: 45 years, Occ: Teacher, MPUPS, Thatigummi, Veerulapadu, R/o. H.No.7-15, Near Sivalayam, Kanchikacharla(P& M), Krishana District.
......**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 1,31,212=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 28-02-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:00 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT KHAMMAM
DISPUTE NO. 394 OF 2016

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 15-169, 1st Floor, NVR Complex, Near Bus Stand, Sathupally, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,
……..**DISPUTANT**

VERSUS

Saggurthi Latha & 5 Others
To
Opponent No.4. Darla Vijayasekhar, S/o. Venkateswara Rao, Age: 45 years, Occ: Conductor Gr-II, APSRTC (0414), Bhaskraraopet Depot, Staff No. 358861, R/o. Surampalem Village, Chatrai Mandal, Krishna District.
Opponent No.6. Jerripothula Visweswara Rao, S/o. Venkanna, Age: 51 years, Occ: Conductor in APSRTC (0412), Vijayawada-II, Staff No. 357519, R/o. H.No. 1-18, Paidurupadu Village, Vijayawada Rural, Krishna District.
......**OPPONENTS**

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 57,798=00 against you and others and where as the above Arbitration/Dispute is posted to 28-02-2023 for your appearance.

Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:00 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.

మొదటి పేజీ తరువాయి

ఎస్ఐ, కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయాలి

మాట్లాడుతూ ఐక్య కార్యాచరణకు ఎటువంటి నిర్ణయం తీసుకున్నా తమ మద్దతు ఉంటుందన్నారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ కొడాలి శర్మ మాట్లాడుతూ పవన్‌పై పోలీసులు కావాలనే దాడి చేసినట్లు స్పష్టమవుతోందన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్.ఎన్.దేవేందర్ రావు మాట్లాడుతూ కుట్ర పూరితంగానే పోలీసులు దాడి చేసినట్లు ఉందన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.రమాదేవి మాట్లాడుతూ సమస్యలపై మాట్లాడేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా ఏకపక్షంగా దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పి.జ్యోతి విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తున్న వారిని ప్రభుత్వం, పోలీసులు లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని విమర్శించారు. ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి ఎంఎస్.నారాయణ, సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్.జయరావు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వం పోలీసుల ద్వారా నొక్కేస్తోందన్నారు. సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా పోరాటాన్ని ఉధృతం చేయాలన్నారు. రజక వత్తి దారుల సంఘం జిల్లా కార్యదర్శి కాటూరి నాగభూషణం, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బాజీ బాబు మాట్లాడుతూ పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుకేషు అధ్యక్షతన జరిగిన ఈరౌండ్ టేబుల్‌లో జిల్లా కార్యదర్శి ఎస్.సమరం, రైతు సంఘం నాయకులు ఈడే రామారావు, సిపిఐ నాయకులు మోదుమూడి నాగరాజు, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనింగ్ కమిటీ నాయకురాలు బూర కవిత, ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.విజయలక్ష్మి, కె.సుజాత, ఆవాజ్ కమిటీ నాయకులు ఎండి.యూనస్, మహిళా సంఘం నాయకులు చాందిని తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు, పెత్తందారు వేధింపులు తాళలేక దళిత యువకుడు ఆత్మహత్య

పగలగొట్టాడని నందివాడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ కేసును పోలీసులు విచారించగా, గ్రామానికి చెందిన మరో యువకుడు తానే వాహనం అద్దాలు పగలగొట్టాని, దోమతోటి ఏసుబాబుకు ఎలాంటి సంబంధం లేదని పోలీసుల వద్ద ఒప్పుకున్నాడు. దీంతో తనకు సంబంధం లేకపోయినా ఎందుకు కేసు పెట్టావని ఏలీషారావును ఏసుబాబు ప్రశ్నించాడు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న ఎలీషారావు కక్షసాధింపుగా నందివాడ పోలీసుస్టేషనకు రావాలని పలుమార్లు బెదిరిస్తున్నాడు. మూడు రోజులుగా పోలీసులు ఏసుబాబు తండ్రి సత్యానందాన్ని స్టేషన్‌కు తీసుకెళ్లాడు. ఏసుబాబు స్టేషన్‌కు వస్తేనే విడుదల చేస్తామని చిత్రహింసలకు గురిచేశారు. ఈ ఘటన అనంతరం ఏసుబాబు గ్రామం నుండి వెళ్లిపోయి విజయవాడలోని ఓ చికెన్ షాప్‌లో పనిచేస్తున్నాడు. బుధవారం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన ఎలీషారావు పోలీసుల సాయంతో గురువారానికల్లా ఏసుబాబుని తీసుకొచ్చి కాళ్ల పట్టించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని ఆ యువకుడి తండ్రిని మరోసారి హెచ్చరించాడు. విషయం తెలుసుకున్న ఏసుబాబు అదేరోజు రాత్రి గ్రామానికి చేరుకుని భయంతో తమ స్వగృహం పక్కనే ఉన్న అమ్మమ్మ ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

కుటుంబ సభ్యులు, బంధువుల నిరసన

ఏసుబాబు ఆత్మహత్యకు కారణమైన ఎలీషారావును అరెస్టు చేయాలని కుటుంబ సభ్యులు, బంధువులు గురువారం ఇంటి వద్ద రోడ్డుపై ఆందోళన నిర్వహించారు. ఏసుబాబును మానసిక వేధింపులకు గురిచేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని బైఠాయించారు. ఆత్మహత్య విషయం తెలుసుకున్న పోలీసులు ఆందోళనకారుల వద్దకు వచ్చి చర్చించారు.

సప్తగిరి గ్రామీణ బ్యాంక్ - నున్న శాఖ

అడ్రసు : చెరువు సెంటర్, నున్న, విజయవాడ రూరల్ మండలం. ఫోన్ : 0866 - 2854533.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు మా బ్యాంకు బ్రాంచిలో బంగారు నగలు తాకట్టు పెట్టి అప్పు తీసుకొని సదరు అప్పు సకాలంలో చెల్లించమని నోటీసులు పంపిననూ బాకీ చెల్లించనందున బాకీ గడువు మీరినందు వలన మాకు కుదువపెట్టిన ఆభరణములను ది. 21-02-2023 మంగళవారం సాయంత్రం 4-00 గం॥లకు వేలము వేయుటకు నిర్ణయించటమైనది. వేలంపాటలో పాల్గొనదలచిన వారు 10,000/- ధరావత్తు సొమ్ము చెల్లించి వేలముపాటలో పాల్గొనవచ్చును. ఐ.డి. ప్రూఫ్‌లు కలిగి వుండవలెను. వేలము తేది మార్చుటకు గానీ, నిలుపుటకు గానీ, రద్దు పరచుటకుగాని బ్రాంచి మేనేజర్‌కు సర్వాధికారములు కలవు. వేలం తర్వాత ఇంకను బాకీ తీరని యెడల వారిపై కోర్టుద్వారా చర్య తీసుకొనబడును.

వ.నెం.	అప్పు నెం.	పేరు	తండ్రి / భర్త పేరు	గ్రామము	మొత్తం బరువు గ్రా.
1.	50039670219	మున్నంగి నాగబుల్లెమ్మ	సుబ్బారెడ్డి	నున్న	27 గ్రా.

నోటీసులు అందని యెడల దీనినే ఆఖరి నోటీసుగా పరిగణించవలసినదిగా కోరుతున్నాము.
ది.16-02-2023
నున్న, విజయవాడ రూరల్ మండలం
సం/- బ్రాంచి మేనేజర్
ఫోన్:8886644158 / 0866 - 2854533

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలేవీ?

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రప్రభుత్వం వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ పరిధిలో గతేడాది భర్తీచేసిన ఉద్యోగులకు జీతాలు చెల్లించటం లేదు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో గతేడాది ఆగస్టు నుంచి మూడు, నాలుగు దఫాలుగా ఉద్యోగుల భర్తీ జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఇదే పద్ధతిలో ఉద్యోగాలభర్తీ జరిగింది. డిఎఅండ్ హెచ్ఒ, డిసిహెచ్ఎస్, జిఎంసి, జిజిహెచ్‌లలో అటెండరు నుంచి టెక్నీషియన్ వరకూ వివిధ హోదాల్లో ఉద్యోగాల భర్తీ జరిగింది. అయితే ఉద్యోగాల్లో చేరిన నిరుద్యోగులు జీతాల కోసం నెలల తరబడి ఎదురుచూపులు చూస్తున్నారు. గత ఆరేడు నెలలుగా వీరంతా పస్తులుండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఆరునెలలు దాటినా ఒక్క జీతం కూడా వీరు కళ్లారా చూడలేదు. గతంలో వివిధ ప్రయివేటు సంస్థలు, సొంతంగా ఏవో ఉపాధి పనులు చేసుకుంటూ వీరు ఉద్యోగాలకు దరఖాస్తులు చేశారు. కానీ వారి ఆశలపై రాష్ట్రప్రభుత్వం నీళ్లు చల్లినట్లయ్యింది. ఉద్యోగం వచ్చినా జీతాలు రాకపోవటంతో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు బయట ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తుల వద్ద డబ్బులు తీసుకుని కుటుంబాలు గడుపుతున్నారు. రాష్ట్రప్రభుత్వం వీరితో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నా జీతాలు మాత్రం విడుదల చేయటం లేదు. మొదటి నాలుగైదు నెలలు వేచిచూసినా ఫలితం లేకపోవటంతో కొంతమంది ఉద్యోగులు ఈ ఉద్యోగాన్ని వదిలేసి ప్రత్యామ్నాయ ఉపాధిని చూసుకుంటున్న వారూ ఉన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. పొమ్మనకుండా పొగపెట్టిన చందంగా రాష్ట్రప్రభుత్వం పేరుకే ఉద్యోగులను నియమించింది. కానీ ఆచరణలో జీతాలు ఇవ్వకుండా వారంటత వారే మళ్లీ మానివేసే పరిస్థితులు సృష్టిస్తుందనే విమర్శలు కూడా ఉన్నాయి. కేటాయించిన విభాగాల్లో డ్యూటీలు వేయకుండా ఇతర విభాగాల్లో వేస్తుండటంతో ఉద్యోగులు, అందులోనూ పలుచోట్ల మహిళా ఉద్యోగినులు పై అధికారులు, విభాగాల హెడ్‌ల నుంచి వేధింపులకు గురౌతున్న ఉదంతాలు కూడా అక్కడక్కడా కనిపిస్తున్నాయి.

అమలుకు నోచని సిఎం హామీ

ఆదర్శ యజమానిగా వ్యవహరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో చట్టాలను అమలు చేయటం లేదు. కాంట్రాక్టు లేబర్ (అబాలిషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం-1970 ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు అమలు చేయాల్సివుంది. అంటే రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా బేసిక్, డిఎ, హెచ్‌ఆర్ఎ, సిసిఎ, సెలవులు, జిపిఎఫ్, హెల్త్ కార్డులు తదితర అన్ని సౌకర్యాలు వర్తింపచేయాల్సివుంది. 'అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనాలు పెంచుతామనీ, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని వైసిపి పాలకులు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవటం లేదు. తాను సిఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే పలు సందర్భాల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు సేవలందించని ప్రభుత్వ కార్యాలయం, ఆఫీసు, ఆసుపత్రి, స్కూళ్ళు లేవు. కానీ పాలకులు చట్ట ప్రకారం వారికి రావాల్సిన వేతనాలు, సౌకర్యాలు అమలు చేయడం లేదు.

నాసిరకంగా తారు రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-కోడూరు

కోట్లాది రూపాయలు పెట్టి నిర్మిస్తున్న రహదారి కాంట్రాక్టర్ పుణ్యమా అంటూ వేసిన రెండు రోజులకే దెబ్బతిని తారులోని కంకరరాళ్లు పైకి తేలుతున్న ఘటన కోడూరు మండలంలో చోటు చేసుకుంది. కోడూరు -నాగాయలంక రహదారి విస్తరణ పనులను కోట్లాది రూపాయలు పెట్టి చేస్తున్న సంగతి

రోడ్డు దుస్థితి ఇది..

అందరికీ తెలిసిందే. కోడూరు వంతెన సెంటర్ దగ్గర నుంచి ఇస్మాయిల్‌బేగ్‌పేట, జరుగువానిపాలెం, మందపాకల గ్రామాల మీదగా పోటుమీద వరకు ఈ రహదారి నిర్మాణం జరుగుతుంది. గతంలో కేవలం సింగిల్ లైన్ రహదారి మాత్రమే ఉండగా ప్రస్తుతం విస్తరణలో భాగంగా ఈ రహదారిని డబుల్ లైన్ చేయడంతో పాటు ప్రధాన గ్రామాల్లో సిసి రహదారులు కూడా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం సిసి రహదారుల నిర్మాణం పూర్తి కాగా, మిగిలిన ప్రాంతాల్లో తారు రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న తారురోడ్డు నిర్మాణ పనులు పూర్తి నాణ్యత లోపంగా జరుగుతున్నాయని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. కాంట్రాక్టర్ పనుల్లో నాణ్యత పాటించకుండా గతంలో ఉన్న పాత రహదారి తారు లేయర్‌ను తొలగించకుండా దాని మీదే పల్చగా తారు లాగుతూ పనులను మసిపూసి మారేడు కాయ చందంగా నిర్వహిస్తున్నాడని ప్రజలు మండిపడుతున్నారు.

రెండో లేయర్‌లో తారువేస్తారు : వరలక్ష్మి

ఈ విషయంపై ఆర్ అండ్ బి అధికారిని వరలక్ష్మిని వివరణ కోరగా రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయింపును బట్టే రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. రోడ్డు నిర్మాణం ఇంకా పూర్తి కాలేదన్నారు. రెండో లేయర్ తారు వేస్తారన్నారు.

హైకోర్టు న్యాయమూర్తులకు స్వాగతం

కలెక్టరేట్ (కృష్ణా) : హైకోర్టు న్యాయమూర్తులు సి.ప్రవీణ్ కుమార్, ఆకుల వెంకట శేష సాయి, ఎన్.జయసూర్య, గ్రంధి భవానీ ప్రసాద్ లకు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష, జిల్లా ఎస్పీ పి.జాషువా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక సాదర స్వాగతం పలికారు.గురువారం స్థానిక బెల్ అతిథి గహంలో న్యాయమూర్తులకు పుష్పగుచ్చాలతో ఆహ్వానం పలికారు. అతిథి గహంలో హైకోర్టు న్యాయమూర్తులు కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎస్పీ లు పలు అంశాలపై చర్చించారు. మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నం శెట్టి రాజు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. వి. రామకష్ణయ్య, ఇతర అధికారులు, న్యాయవాదులు న్యాయమూర్తులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు..

ఘంటసాల గీతాలాపన

గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని తృతీయ శ్రేణి గ్రంథాలయంలో సాహితీ స్రవంతి ఆధ్వర్యాన ఘంటసాల గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. గురువారం సాయంత్రం సాహితీ స్రవంతి ఎల్.సురేంద్ర అధ్యక్షత వహించారు. సాహితీ స్రవంతి గౌరవ అధ్యక్షుడు అవిర్నేని వెంకటేశ్వరరావు గీతాలు ఆలపించారు. తక్షశిల ప్రిన్సిపాల్ పి.శ్రీలక్ష్మి ఘంటసాల జీవిత చరిత్ర వివరించారు. అనంతరం లైబ్రేరియన్ ఇంద్రాణి జయశ్రీ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ సిబ్బంది, తక్షశిలా విద్యార్థులు పాల్గొన్నారు

అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

మచిలీపట్నం అర్బన్ : తాళాలు వేసి ఉన్న ఇళ్ళను టార్గెట్ చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగలను గురువారం అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ పి. జాషువా తెలిపారు. స్థానిక పోలీసు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక మురళీకష్ణ ఆసుపత్రి సమీపంలో మూలే మాలకొండయ్య గృహంలో అద్దెకు ఉంటున్న దేవరకొండ వెంకటేశ్వరమ్మ పోర్షన్‌లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. బళ్ళారి, కర్నాటక చెందిన షేక్ చర్మాన్ వలీ (43), ముండ్ల హనుమంతప్ప(49)లను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. సి సి పుటేజ్, టెక్నికల్ క్లూస్ ద్వారా ముద్దాయిలను కర్నాటక రాష్ట్రంలోని బళ్ళారి కౌలు బజార్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించి ఈ కేసు త్వరితగతిన ఛేధించినట్లు తెలిపారు.

జగనాసుర రక్త చరిత్ర పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ ప్రచురించిన జగనాసుర రక్త చరిత్ర పుస్తకాన్ని అవనిగడ్డలో గురువారం టిడిపి నాయకులు ఆవిష్కరించారు. పార్టీ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదవుల కోసం సొంత కుటుంబ సభ్యుల ప్రాణాలను సైతం తీయడానికి లెక్కచేయని ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ విమర్శించారు. సొంత బాబాయిని చంపిన కేసులో నిందితులను ఇప్పటికీ పట్టుకోలేకపోవడం వెనక జగన్ హస్తం ఉందన్నారు. నాడు ఎంపీ సీటు కోసం బాబాయిని అడ్డు తొలగించుకున్నారని దానిని మొదట గుండెపోటుగా చిత్రీకరించారని తర్వాత అది గొడ్డలి పోటుగా తేలిందన్నారు. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్‌రెడ్డి, అతని సోదరుడు అవినాష్‌రెడ్డిలు కలిసి బాబాయిని హతమార్చారన్నారు. మండల టిడిపి అధ్యక్షులు యాసం చిట్టిబాబు, కర్ర సుధాకర్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఘంటసాల రాజమోహనరావు, బండి రాఘవ, షేక్ బాబావలి, మెగావత్ గోపి, బర్మా శ్రీనివాసరావు, కూరాకుల శివప్రసాద్, గుడివాక నరహరి పాల్గొన్నారు.

పేదలపై భారాలు మోపటం దారుణం : టిడిపి

ప్రజాశక్తి-ఘంటసాల

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ఏమాత్రం కనికరం లేకుండా ప్రజలపై అనేక రూపాల్లో భారాలను మోపుతోందని పలువురు టిడిపి నాయకులు విమర్శించారు. ఘంటసాల మండలం


ఘంటసాల మండలంలో

యండకుదురు గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు కృష్ణాజిల్లా టిడిపి అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, అవనిగడ్డ నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి మండలి బుద్ధప్రసాద్ పిలుపు మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం గురువారం నిర్వహించారు. యండకుదురు గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వంలో పడుతున్న సమస్యలు ప్రజల అభిప్రాయాల రూపంలో తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి గుత్తికొండ ప్రసాద్, యూనిట్ ఇన్‌ఛార్జి పరిశె చలపతిరావు, బూత్ కమిటీ కన్వీనర్ సిద్ధినేని నాగులు, అవనిగడ్డ నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు, మండల నాయకులు కొమ్ము సుందరరావు, పెనుమాక శ్రీనివాసరావు, చెన్నం నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు బండి సుబ్బయ్య, గోపిశెట్టి ఆంజనేయులు, జ్యోతి, నరేంద్ర పాల్గొన్నారు.

ఉంగుటూరు : ఉంగుటూరు మండలం తరిగొప్పుల గ్రామంలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో టిడిపి మండల అధ్యక్షులు ఆరుమళ్ల వెంకట కృష్ణారెడ్డి నేతృత్వంలో జరిగింది. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోగినేని విష్ణువర్ధన్‌రావు, పాగోలు అనిల్, ఓర్పు చిన్న పుల్లయ్య, యర్రంశెట్టి మల్లయ్య, గంపా నాగేశ్వరరావు, తెన్నేటి చిన్న వీరాస్వామి, చిమటా వెంకటేశ్వరమ్మ, తులిమిల్లి బాలకృష్ణ, పొనమాల కిషోర్, తోట పద్మావతి తదితరులు పాల్గొన్నారు. ఆరుమళ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో రూ.1000 ఉన్న పింఛనను రూ.2000 పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. సిఎం జగన్ రూ.3000 పెంచుతామని చెప్పినా ఆచరణలో ఇంకా జరగలేదన్నారు.

ఉంగుటూరు మండలంలో

మహాశివరాత్రి ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఈనెల 18న మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి ఆలయం వద్ద యాత్రికుల కోసం విస్తత ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం, ఇఒ పి.సీతారామయ్యల ఆధ్వర్యంలో ఆలయం ప్రాంగణంలో చలువ పందిళ్లు వేసి స్వామివారిని యాత్రికులు దర్శించుకునేందుకు భారీ కేడ్లు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణానది పుష్కర ఘాటు నుండి గ్రామ పొలిమేరల వరకు రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలను పిచ్చి మొక్కలను తొలగించి జంగిల్ క్లియరెన్స్ చేయడంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాలన్నీ పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు పెనుమూడి బాలకృష్ణ, గ్రామ సర్పంచ్, కుటుంబ సభ్యులు పాలెపు వెంకటేశ్వరరావు, గ్రామ వీఆర్ఏ ఎం.నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

భౌ భౌలతో భయం..భయం

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండలం లింగారెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని పెదగుడు మోటు గ్రామంలో పిచ్చి కుక్కల సంచారం ఎక్కువగా ఉంది. అవి గ్రామస్తులపై విరుచుకు పడుతూ పలువురిని తీవ్రంగా గాయపరుస్తున్నాయి. గ్రామానికి చెందిన పెనుమాక లక్ష్మీ కుమారిని మహిళపై బుధవారం కుక్కలు దాడిచేశాయి. కండలు బయటకు వచ్చేలా తీవ్రంగా గాయపరచడంతో ఆమె ప్రస్తుతం అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది. గతంలో కూడా ఎంతోమందిని కుక్కలు కరచి గాయ పరిచాయని, కర్ర చేతిలో లేనిదే ఇంటి నుంచి బయటికి రావటానికి వీలు లేకుండా ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో మనుషుల కన్నా కుక్కలే అధికంగా ఉన్నాయనీ, వీటిలో పిచ్చికుక్కలు ఎక్కువగా ఉన్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ అధికారులకు తెలియపరచినప్పటికీ కుక్కల్ని చంపే అధికారం తమకు లేదనీ, తాము ఏమీ చేయలేమని తెలుపుతున్నారని కుక్కల బెడద నుంచి తమను కాపాడే నాథుడే కరువయ్యాడని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నత అధికారులు స్పందించి పిచ్చి కుక్కల బెడద నుంచి రక్షణ కలిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నా

పుస్తక మహోత్సవ్‌లో విద్యార్థుల సందడి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక మహోత్సవ్‌లో రోజురోజుకూ సందర్శకులు, పుస్తక ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రదర్శన ఏర్పాటు చేయడంతో చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పెద్ద స్థాయిలో కళాశాలలు, విద్యా సంస్థలు ఉండటంతో సాయంత్రం సమయంలో పుస్తక మహెూత్సవం ప్రాంగణం విద్యార్థులతో కళకళలాడుతుంది. ముఖ్యంగా విద్యార్థులు తమకు కావాల్సిన పుస్తకాల కోసం ఆయా పుస్తక స్టాల్స్‌ను సంప్రదించడంతో పాటు ఎటువంటి పుస్తకాలు కావాలో ఆయా పబ్లిషర్స్‌ను అడిగి తెలుసుకుంటున్నారు. అంతేకాకుండా రానున్న రెండు మూడు నెలల్లో వివిధ ప్రవేశ పరీక్షలు, పోటీ పరీక్షలు జరుగనున్నాయి. దీనితో పోటీ పరీక్షలకు ంసబంధించిన పుస్తకాలు, అలాగే వివిధ ప్రవేశ పరీక్షలకు ఎలా సిద్ధమవ్వాలో పేరొందిన పబ్లిషర్స్ ప్రత్యేకంగా పుస్తకాలను రూపొందించాయి. వాటిని విద్యార్థులు ఎక్కువ మంది కొనుగోలు చేస్తున్నారు. అలాగే విద్యాసంస్థల ఉపాధ్యాయులు, మహిళలు పుస్తక మహోత్సవ్‌కు రావడంతో సందడిగా కనిపిస్తుంది. పుస్తక మహోత్సవ్‌లోని ప్రతిభా వేదికపై గురువారం క్విజ్ ఫోటీలను నిర్వహించారు. వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు

సాయంత్రం 6 గంటలకు పుస్తక మహోత్సవ్‌లోని గొల్లపూడి మారుతీరావు సాహిత్య వేదికపై బెల్లంకొండ రామదాసు శత జయంతి సభ జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా సీనియర్ జర్నలిస్టు రెంటాల జయదేవ్ పాల్గొనున్నారు. సభా కార్యక్రమానికి ప్రముఖ కవి వెన్నా వల్లభరావు అధ్యక్షత వహించనున్నారు. ప్రతిభా వేదికపై సాయంత్రం 7 గంటలకు పప్పెట్ షో, సైన్స్ ప్రయోగాలు ఉంటాయి.

కండిషన్స్ అప్లయ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవి మోహియుద్దీన్

సాహిత్య వేదికపై మాట్లాడుతున్న జస్టిస్ రామలింగేశ్వరరావు

ఆకట్టుకున్న వీణవాయిద్య విన్యాసాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి ఆధ్వర్యంలో వార్షిక అఖండ మహోత్సవం ఘంటసాల సంగీత కళాశాలలో జరిగింది. ఉదయం 8 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఈ మహోత్సవం కొనసాగింది. ఉదయం 50 మంది వీణ విద్వాంసులు, 40 మంది సంగీత విధ్వాంసులు సద్గురు త్యాగరాజు స్వామి కీర్తనల సంగీత, వాద్య గోష్టి జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న మృందంగ విధ్వాంసురాలు దండమూడి సుమతీ రామమోహణరావు, వైణిక విధ్వాంసులు ఘంటసాల సంగీత కళాశాల ప్రిన్సిపాల్ కెవిఎస్. గోవిందరాజన్, టాప్‌గ్రేడ్ విధ్వాంసులు మోదుమూడి సుధాకర్‌లు మాట్లాడుతూ సంగీత వాయిద్యాలు అన్నింటిల్లోనూ వీణ, ఫ్లూట్ ప్రత్యేకమైనవని అన్నారు. సంగీత సాధనలో ప్రత్యేకమైన వీణల తయారీకి బొబ్బిలి గుర్తింపు పొందిందన్నారు. వీణ వాద్యంలో అభ్యాసకులు తగ్గుతున్నారని అన్నారు. రానున్న కాలంలో వీణ వాద్యకారులు పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

నేటి నుంచి లేపాక్షి ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన హస్త కళాకారులు కళానైపుణ్యంతో రూపొందించిన హస్త కళారూపాలతో విజయవాడలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల ఆవరణలో ఈ నెల 17 నుండి 26 వరకు లేపాక్షి హస్త కళా ప్రదర్శన, అమ్మకాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.బాలసుబ్రమణ్యంరెడ్డి తెలిపారు. కర్నాటక, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, రాజస్థాన్, మహారాష్ట్ర, బీహార్, ఒరిస్సా, తెలంగాణ తదితర రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో పేరుగాంచిన హస్త కళా ఉత్పత్తులను ప్రదర్శనలో ఏర్పాటు చేసి అమ్మకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రదర్శనలో వందకు పైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేసి ఉడ్‌కార్వింగ్, కొండపల్లి, ఏటికుప్పాక బొమ్మలు, రంగులతో తయారైన మట్టి పాత్రలు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్, మంగళగిరి కాటన్ చీరలు, చేనేత వస్త్రాలు, ఇమిటేషన్ జ్యూయలరీ వెండి వస్తువులు, కర్టెన్‌లు, సోఫా డైనింగ్ టేబుల్ కవర్లు తదితర హస్త కళా రూపాలను ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు.

విస్తరణ దిశగా ఓలా ఎలక్ట్రిక్ సెంటర్లు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ సంస్థ విస్తరణకు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు సంస్థ ప్రతినిధి ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు పేరుతో తిరుపతి, కాకినాడతో పాటు పలు ప్రాంతాలలో విస్తరిస్తున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా అన్ని ప్రదాన నగరాల్లో 200 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఇప్పటికే పనిచేస్తున్నాయని, తెలిపారు. రానున్న మార్చి నాటికి ప్రస్తుత నెట్‌వర్క్‌ను విస్తరించి 500 అవుట్‌లెట్లకు విస్తరించాలని లక్షయంగా నిర్ణయించినట్లు తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక నగరంలోని ఓ హెూటల్‌లో

గురువారం జరిగింది. ఈకార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ జెఎసి చైర్మన్ వి.ఎస్. దివాకర్, ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు కాకర్ల వెంకట రామిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా వి.ఎస్. దివాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 26 జిల్లాల నుండి సభ్యులు పాల్గొన్నారని అన్నారు. గ్రామ రెవిన్యూ సహాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా జి.ధైర్యం , ప్రదాన కార్యదర్శిగా కర్నూలుకు చెందిన కె.సత్యరాజు, కార్యవనిర్వాహణ అధ్యక్షుడిగా శ్రీకాకుళంకు చెందిన వై.అప్పలరాజు, కోశాధికారిగా నెల్లూరుకు చెందిన పి.ప్రభాకర్‌రావు పలువురు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

బీమా రంగంలో ఉపాధి అవకాశాలు : శ్రీనాథ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇన్సూరెన్స్ రంగంలో విస్తతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

గుడివాడ శాఖ ఆపరేటింగ్ ఆఫీసర్ కే.శ్రీనాథ్ అన్నారు. కెబిఎన్ పీజీ కళాశాల మేనేజమెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో 'ఇన్సూరెన్స్ రంగంలో ఎంబీఏ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు' అంశంపై సదస్సును కళాశాల సెమినార్ హాల్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఇన్సూరెన్స్ రంగం చాలా వేగంగా అభివద్ధి చెందుతున్న రంగమన్నారు. ప్రైవేట్ రంగంలో ఏర్పాటు చేసే ఇన్సూరెన్స్ కంపెనీలు కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోనే పని చేయాల్సి ఉంటుంది. ప్రతి వ్యక్తి తన జీవితానికి సంబంధించి ఇటీవల శ్రద్ధ కనబరచటమే కాకుండా ఇన్సూరెన్స్ చేసుకోవటానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావు వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, పీజీ విభాగాధిపతి ఎస్ వెంకటేష్, అధ్యాపకులు బీ ప్రభాకర్, రవికిరణ్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-విజయవాడ: కార్మికులు, ఉద్యోగులు, ప్రజలపై భారాలు మోపి, సంక్షేమానికి కోతలు పెట్టిన కేంద్ర బడ్జెట్‌ను నిరసించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ కోరారు. బడ్జెట్‌లో ప్రజలకు మేలు చేసేట్లు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్-కార్మికులు, ఉద్యోగులు, ప్రజలపై ప్రభావం అనే అంశంపై స్థానిక

మాట్లాడుతున్న అజయ్‌కుమార్

దుర్గాపురం ఎన్‌పిఆర్ శ్రామిక భవన్‌లో పి.దివాకర్ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బడ్జెట్‌తో పోలిస్తే ప్రస్తుత కేంద్ర బడ్జెట్లో రైతులకిచ్చే సదుపాయాలలోనూ, వ్యవసాయ రంగానికి ఇచ్చే సబ్సిడీలలోను కేటాయింపులు తగ్గాయన్నారు. దీని వల్ల ఆహార ధాన్యాలు, కూరగాయలు ఇతర వ్యవసాయ ఉత్పత్తులు ధరలు రానున్న కాలంలో పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్య రంగానికి కేటాయింపులు కుదించారని దీనివల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి, అంగన్వాడీ పథకానికి తగిన కేటాయింపులు చేయకపోవడంతో పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందజేసే భోజన సౌకర్యాలపై ప్రభావం పడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ సబ్సిడీలు కుదించారని దీని వల్ల రానున్న రోజుల్లో వీటి ధరలు అమాంతంగా పెరగడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. మరోపక్క ప్రభుత్వ రంగంలోని వాటాలు అమ్ముతున్నారని తెలిపారు. ప్రజల నుండి వసూలు చేసిన పన్నులతో వివిధ రంగాలను అభివద్ధి చేసి ప్రైవేటు వారికి లీజు రూపంలో కట్టబెట్టడానికి రూపకల్పన జరిగిందని చెప్పారు. కార్పొరేట్లకు పన్ను రాయితీలు కల్పించారన్నారు. ప్రజావ్యతిరేక, భారాలు మోపే కేంద్ర బడ్జెట్‌ను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని, దానికి తగిన సవరణలు చేయకుంటే ఆందోళనలు చేపట్టాల్సి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్ష కార్యదర్శులు కె దుర్గారావు, ఎంవి సుధాకర్ పాల్గొన్నారు.

బ్లూమింగ్‌డేల్‌కు ఐడిబిపి గుర్తింపు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: బ్లూమింగ్‌డేల్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు గ్రేడ్ 11, 12 తరగతుల విద్యార్థుల డిప్లమా ప్రోగ్రామ్‌కు ఐడిబిపి గుర్తింపు లభించిందని స్కూల్ ప్రిన్సిపాల్ హర్ సిమ్రాన్ కౌర్ కపాని తెలిపారు. నగరంలోని స్కూల్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఐడిబిపి గుర్తింపుతో ఆంధ్రప్రదేశ్‌లో ఏకైక అంతర్జాతీయ బ్యాకులరేట్ కంటిన్యూమ్ స్కూల్‌గా అవతరించిందని తెలిపారు. స్కూల్ స్థాపించిన ఆరు సంవత్సరాల తక్కువ వ్యవధిలోనే ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది సహకారంతో ఈగుర్తింపును సాధించినట్లు తెలిపారు. స్కూల్ చైర్మన్ అట్లూరి విజయబాబు ఎన్నో విమర్శలు, సవాళ్ల మధ్య స్థాపించారన్నారు. స్థాపించిన అతి కొద్ది కాలంలోనే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఐడిబిపి బృందం పాఠశాలను సందర్శించి వారు నిర్ధేశించిన అన్ని కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. తమ పాఠశాలలో డిప్లమా ప్రోగ్రామ్ అనంతరం డిప్లమా విద్యార్థులు వివిధ దేశాలలో ఉన్న బెర్నీ, హార్వర్డ్, యుసిఎల్ఎ, నాటింగ్ హెూమ్ షైర్, మిట్ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కో ఆర్డినేటర్ కరణ్ అడ్మినిస్ట్రేటివ్ హెడ్ షబానా ఇంటర్నేషనల్ బ్యాకులరేట్ డిప్లమా ప్రోగ్రామ్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-కంచికచర్ల: ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని నందిగామ గ్రామీణ సిఐ ఐవి నాగేంద్రకుమార్ తెలిపారు. పేరకలపాడు క్రాస్ రోడ్ వద్ద బారికేడ్లతో పాటు రేడియం స్టిక్కర్లతో కూడిన ప్లాస్టిక్ కోన్లను గురువారం ఏర్పాటు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు రహదారి పక్కన ఏర్పాటు చేసిన సూచిక బోర్డులను పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి వరంగల్‌కు చెందిన నామవరపు వెంకటపరాంకుశరావు, సీతకుమారి రూ.10,116 గురువారం అందజేశారు. దాతలకు శ్రీ స్వామి వారి ప్రసాదం, శేషవస్త్రం అందజేసినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రాధాసుబ్రహ్మణ్యేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి డి.శ్రీరామవరప్రసాదరావు తెలిపారు.

18న శ్రీ భవానీ ముక్తేశ్వరస్వామి కల్యాణం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ముక్త్యాల గ్రామంలోని శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం 18వ తేదీ రాత్రి 12.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.నాగరాజు, వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ వెలగపూడి ఇందిరాదత్తు తెలిపారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఈ నెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు మహాశివరాత్రి మహక్షత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.